ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003
ఉదయం ★ ★
Regd: A 394

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-00
నెలకు	రు. 2-85	రు. 2-25

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 13	4-00
100 అం 12 నెలలు	„	3-00
కంపెనీలు టెండరు కోర్టు నోటీసులు	„	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	„	4-00

సంపుటి: 2 సంచిక: 45 ★ సికిందరాబాద్, 17-11-1961 శుక్రవారం ★ 4 పేజీలు: 7 నయాపైసలు

కిండూలో 13 మంది ఇటలీ వైమానికుల చిత్రవధ

కాంగో తిరుగుబాటు సైనికుల రాక్షస చర్య

వెంటనే దర్యాప్తుజరిపి దోషులను శిక్షించాలని అదౌలా ప్రభుత్వానికి సమితి అభ్యర్థన

లియోపాల్డ్‌విల్లే నవంబరు 16

కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు జరిపిన కాంగో సైనికులు కివూ రాష్ట్రంలోని కిండూలో పెక్కుమంది ప్రజల సమక్షంలో సమితి బలాలకు చెందిన 13 మంది ఇటాలియన్ వైమానికులను కాల్చి చంపారనీ వారిలో కొందరి దేహాలు ముక్కలుగా నరికివేసి నదిలో పారవేశారనీ ఐక్యరాజ్యసమితి నేడిక్కడ ప్రకటించినది

ఈ కిరాతక కృత్యంపై తక్షణమే దర్యాప్తుజరిపి దోషులను శిక్షించవలసిందిగా సమితి కాంగో ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు అధికార వర్గీకరి వివరించారు.

సమితి కొన్ని నిష్పక్ష ప్రతిపాదనలు చేసినదని ఆయన పేర్కొన్నారు. కాంగో సైన్యాల విధ్వంసకాండ పట్ల అంతిమ దైవయమని పరిశీలకులు భావిస్తున్నారు.

సమితి మలయన్ సేనల వినియోగానికై గస్తీ కాస్తాను సరఫరా చేసేనిమిత్తం ఇటాలియన్ వైమానికులు గత శనివారం వాడు కిండూకు వెళ్ళారు.

కాంగో సైనికులు వారిని చుట్టు ముట్టి, బెల్జియం పెట్రూపారు అని నిందిస్తూ, కొట్టుకొంటూ ఈశ్వరుకు వెళ్ళారు. కిండూకు అదనపు బలాల తరలింపు

సమితి మలయన్ సైన్యాలు ఈ దారుణ కృత్యం జరిగిన చోటికి హుటాహుటిగా వెళుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఆపిలర్ల సమక్షంలో గృహంవద్ద గత శనివారం వాడే ఈ అత్యాచారం జరిగినట్టు సమితి అధికార ప్రతినిధి జార్జి ఇవాన్ స్మిత్ వివరించారు.

ఇటాలియన్ వైమానికులను విరుదల చేయించేందుకై జనరల్ ఔవాండా చేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

ఈ సందర్భంలో దోషులపై తగిన శిక్షలు అమలు జరపటంద్వారా ఇకమీదట ఇటువంటి అత్యాచారాలు జరగకుండా వివారించాలని సమితి దృఢ సంకల్పంతో వున్నట్టు స్మిత్ స్పష్టంచేశారు.

సమితి సూచించిన చర్యలను తాను వివరించాలనని అవి వెల్లడి కావటంవల్ల ఇతర ప్రాంతాలలోవారి వర్గాలకు ముప్పు కలగవచ్చునని ఆయన అన్నారు

కేవలం వ్యతిరేకచర్యగా పరిణమించగలదనే కారణంగా కిండూపై జెట్ విమానాలాడి జరిపే సంకల్పాన్ని సమితి విరమించినట్టు ఆయన అన్నారు.

తిరుగుబాటుదారులపై చర్యలకు సమితికి అధికారం

కిండూలో తిరుగుబాటుదారులను అదుపులోకి కొనివచ్చేందుకై సమితికి కాంగో ప్రధాని సర్వాధికారాలను ఇచ్చినట్టు అధికారికంగా తెలుస్తున్నది.

నెహ్రూకు కామన్వెల్త్ పత్రికాసంఘ ప్రతినిధుల శుభాకాంక్షలు

కలకత్తా, నవంబరు 16

భారతదేశాన్ని సందర్శిస్తున్న కామన్వెల్త్ పత్రికాసంఘ ప్రతినిధులు, ప్రధాని నెహ్రూకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం మెక్సికోలోనున్న ప్రధానికి కేబిల్ ద్వారా సందేశాలను పంపుతూ భారతదేశంలో జరుగుతున్న అభివృద్ధిపట్ల సంతృప్తిని వెలిబుచ్చారు.

రాష్ట్రంలో అటవీ సహకార సంఘాలు

హైదరాబాదు, నవంబరు 16

కొండ ప్రాంతాల్లో అడవి సహకార సంఘాలను ఏర్పరచి, కొండజాతుల వారిని అడవులు గుత్తకు తీసుకునే వ్యక్తుల దౌర్జన్యానికి గురికాకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది. యీ సంఘాలు మహారాష్ట్ర గుజరాత్‌లలో ఎలా ఉంటాయని పాలిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి మసూమా బేగం అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారు కేటాయించిన రు. 4.50 లక్షలలో రు 335000 లు యీ సహకార సంఘాలని కేటాయించినట్టు ఆమె చెప్పారు.

సెక్యూలర్ స్టేట్!

బ్రిటెంద్రం, నవంబరు 16

ప్రభుత్వపంచాంగాన్ని తయారు చేసేందుకు ఇద్దరు జోతిష్యులు ఉన్నారనీ, 1962 లో రాబోయే అష్టగ్రహకూటమి విషయంపై ప్రభుత్వం ఇంతవరకు ఆలోచించలేదనీ నేడు కేరళ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ తానుపిళ్లై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. సి. బాలకృష్ణన్ నంబియార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

లావోస్ సమస్యపై ఢిల్లీవర్గాల ఆందోళన

న్యూఢిల్లీ నవంబరు 16

జెనీవాలోను లావోస్‌లోను కూడా లావోస్ సమస్యపై జరుగుతున్న సంధాన ఇటు పరిణామం కాకపోవటంపై ఢిల్లీలోని అధికార వర్గాలలో ఆందోళన ఎదురవుతున్నారు.

తటస్థ ప్రధాని విన్స్ సౌవన్నపూమా నాయకత్వాన మిశ్రమప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి ముగురు రాజకుమారుల మధ్య జరిగిన సంప్రదింపులు విఫలం కావటంవల్ల పరిస్థితి ఆందోళనకరమైనదని విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరన్నారు.

విదేశాంగ వ్యవహారాల వర్గీకరణ కార్యదర్శి శ్రీత్యాగి నేడు ఆస్ట్రేలియా దౌత్యప్రతినిధి శ్రీ కాన్‌టిల్మన్‌ను కలిసి యీ విషయంపై చర్చించారు.

బెర్లిన్ సమస్యపై పశ్చిమ దేశాల మంత్రుల చర్చలు

పారిస్ నవంబర్ 16

బెర్లిన్ తదితర సమస్యలపై చర్చలు జరిపేనిమిత్తం వచ్చే వారంలో పారిస్‌లో అట్లాంటిక్ కూటమి మంత్రుల సమావేశం జరుగుతుంది. ఇద్దరు విదేశాంగ మంత్రులు వచ్చే వారాంతంలో సమావేశమౌతారని ఏన్ ఆక్సిడ ప్రభుత్వ వర్గాలన్నవి పేర్కొనగా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ సమావేశ విషయాన్ని ఆయనధృవపరిచారు

కాంగ్రెస్ గుండ్రగోళంపై మేయరు వివరణ

హైదరాబాదు నవంబరు 16

కార్పొరేషన్‌లోని ఏ సభ్యుడైనా కార్యక్రమంలో నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరించినా లేక అధ్యక్షుణ్ణి అవమానించినా ఆ సభ్యుణ్ణి వెంటనే సభలోనుంచి బయటకు వెళ్ళిపొమ్మని ఆదేశించటం జరుగుతుందని మేయరు శ్రీ రామ్‌మూర్తినాయుడు రాత్రి జరిగిన సంఘటనను వివరిస్తూ అన్నారు.

కార్పొరేషన్ చట్టం 89 (1) సెక్షన్ ప్రకారం, అధ్యక్షుడు వ్యవహారాన్ని నడిపిస్తూ, ఏ సభ్యుడైనా ఆక్రమంగా ప్రవర్తిస్తే, అతనిని సభనుంచి వెళ్ళవలసిందిగా ఆదేశించే అధికారమున్నది. ఆ సెక్షన్ ప్రకారం ఆ సభ్యుడు సభనుంచి బయటకు వెళ్ళిపోయి, ఆరోజు కార్యక్రమాన్ని హాజరు కాకూడదు. అని మేయరు కార్యాలయంనుంచి చేసిన ప్రకటనలో అన్నారు.

ఈ సందర్భంలో డిప్యూటీ మేయరు సభలో డాక్టర్ లింగాయ్యపై సభ్యుణ్ణి బయటికి పంపించేసిన సంఘటన ప్రస్తావించారు.

సభ్యుడు తమ చేష్టల ద్వారాకూడా మేయరును అవమానపరచ కూడదన్నారు. ఇలాంటి వాటిపై చట్ట ప్రకారం వ్యవహరించేకన్నా మరోమార్గం లేదన్నారు.

క్రుశ్చేవ్‌తో పశ్చిమజర్మనీ రాయబారి చర్చలు

అడినౌవర్‌కు నివేదిక సమర్పణ

బాన్ నవంబరు 16

మాస్కోలో రష్యాప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌తో తాను జరిపిన సంభాషణలను పొందుపరుస్తూ ఒక నివేదికను రష్యాలోని పశ్చిమ జర్మనీ రాయబారి డాక్టర్ హన్స్ క్రాల్ కాన్సులర్ కోసం అడినౌవర్‌కు సమర్పించారు

డాక్టర్ కాల్ తిరిగి మాస్కోకు వెళ్ళారా లేదా అది ఇంకా నిర్ణయం కాలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు వివరించారు.

డేనిష్ ప్రధాని భారతదేశ పర్యటన

కోపెన్‌హెగన్, నవంబరు 16

డేనిష్ ప్రధాని విగ్గో కాంప్‌మన్, విదేశాంగమంత్రి జెన్స్ ఆర్కో క్రాన్‌లు అధికార హోదాలో జనవరి 17 నుంచి 12 రోజులపాటు భారతదేశ పర్యటన జరుపుతారని నేడిక్కడ ప్రకటించారు. భారతదేశంలో ఉండే కాలంలో ఆయన ప్రధాని నెహ్రూకు అతిథులుగా ఉంటారు

మెక్సికోలో ప్రధానికి అపూర్వ సన్మానం

ఇంతవరకు ఏ ప్రభుత్వాధినేతకు లభించని నగర స్వేచ్ఛాపౌరసత్వ ప్రదానం

మెక్సికోనగరం, నవంబరు 16

ప్రధాని నెహ్రూకు స్వాగతం యివ్వటానికి కట్టిన అర్చిలు, తోరణాలు, పతాకాలతో మెక్సికోనగరం నిన్న అందంగా అలంకరించుకొన్న కన్నెపడుచుగా గోచరించినది.

నెహ్రూ ఎక్కడికి వెళ్ళినా సంగీత వాద్యాలు, తూటాలు, బ్యాండ్ బాజాతో పాటు అశేష ప్రజాసమూహం తరలివచ్చి ఆయనకు స్వాగతం చెప్పారు.

మెక్సికో జాతీయ విశ్వవిద్యాలయంలో ప్రధానిపై పూలవర్షం కురిపించారు. టౌన్‌హాలులో నగర మేయర్ హెక్టర్ ఎర్నెస్టో ఉరుచుర్టు ప్రధానికి నగరం తాళం చెవి ఇచ్చారు. ఈ గౌరవం ఇదివరలో రాజ్యాధినేతలకు కూడా అరుదుగా లభించినది. ఒక ప్రభుత్వాధినేతకు ఈ గౌరవం లభించటం ఇదే ప్రథమం.

ఈ ఉత్సవాన్ని చూడటానికి వేలాది మంది వచ్చారు. మెక్సికోనగరపు ప్రముఖ అతిథిని అభినందించటానికి మేయర్ ప్రధానికి నగరతాళం చెవికాకా, ఒక పతకం అనేక ఇతర బహుమతులు కూడా ఇచ్చారు.

యూనివర్సిటీకాలు టౌన్‌హాలులోను శ్రీ నెహ్రూకు భారత విప్లవ మహా వాయకుడని మహాత్మాగాంధీ ముఖ్య అనుయాయి అని జోహారు అర్పించడం జరిగినది.

ఈ వత్తిళ్ళలోనే తమకు విక్టీరియాన్ని కలిగిస్తున్నాయని అటూ ప్రధాని నెహ్రూ భారతీయులు మెక్సికన్లలో ఒక పోలిక ఉన్నదని. "ఒక వ్యక్తి తమకు నచ్చినప్పుడు వారు అయనపై గుమ్మరించే ప్రశంసా వాక్యాలకు అంతూ వంతూ ఉండదని అన్నారు.

తమ స్వాతంత్ర పోరాటంలో భారతీయులు మెక్సికన్ విప్లవకారుల ప్రధానికు లైనారని, ఆ విప్లవం కేవలం విదేశీ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం మాత్రమేకాదని సాంఘిక ఆర్థిక విప్లవమని అటూ ప్రధాని ప్రశంసించారు.

ఆలాగే ఇండియాకూడా స్వాతంత్ర సముపార్జనానంతరం వంచనవర్గ ప్రజాకల్యాణ ద్వారా ఆర్థిక సాంఘిక విప్లవ సాధనకు కృషి సాగిస్తున్నది.

మరేదేశానికీలేని ఒక ప్రత్యేకత భారతదేశానికి ఉన్నదనీ, మహాత్మాగాంధీ ఆశీర్వదించినదనీ, ఆ విప్లవం అహింసా మార్గంగానూ, శాంతియుతంగానూ జరిగినదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఉత్తమ మార్గాల ద్వారా నే ఉత్తమ లక్ష్యాలను సాధించటానికి పిలవుతుందని ప్రధాని అన్నప్పుడు వేలాది కరతాళ ధ్వనులు చేశారు. లక్ష్యం ఎంత మంచిదైనా మార్గం చెడుదైనప్పటికీ చివరికు తప్పు స్థానానికే చేరక తప్పదని ఆయన

(మిగత 2 వ పేజీలో)

ఉపరాష్ట్రపతి బెంగుళూరు రాక

బెంగుళూరు, నవంబరు 16

ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు

రంగూన్, నవంబరు 16

బర్మా ప్రధాని మంత్రి ఊనూ ఆహ్వానం పైన 300 మంది చైనా సైన్యాలు కిలాకాయిన్ నుంచి ఈ వారం రంగూనుకు వస్తారు.

(ఎన్. ఎస్.)

సహేతుకమైన అభ్యంతరాల పరిశీలనకు హామీ

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన : రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించగలదని ఆశాభావం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు నవంబర్ 16

కాంగ్రెస్ అభ్యర్థుల విషయమై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం చేసిన సిఫారసులు కొన్నింటిపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెచ్చిన అభ్యంతరాలను కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలించగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేకరుల గోష్ఠిలో అన్నారు.

అయితే యీ అభ్యంతరాలు సహేతుకంగా ఉండాలనీ, పార్టీ ఎన్నికల సంఘం సూచించిన అభ్యర్థులకన్నా వారు న్యాయంగా సూచించిన అభ్యర్థులు యోగ్యులే ఉండాలనీ అన్నారాయన

తమ పార్టీ ఎన్నికల సంఘం సూచించిన అభ్యర్థుల జాబితాను పత్రికలలో మార్చిమే చూడాలనీ, మొత్తం మీద ఆజాబితా బాగానే ఉన్నదన్నారు. అయితే కొన్నివ్యక్తిగత సందర్భాలలోపొరబాటు వచ్చుననీ, అవసరమైతే వాటిని మార్చవచ్చునీ అన్నారు.

ఆంధ్ర పార్టీ ఎన్నికల సంఘం అభ్యర్థులను ఆమోదించినప్పటికీ ఇలాంటి విధానాన్నే ఇతర రాష్ట్రాలలో కూడా అనుసరించారని అన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఒక్కొక్క పడపోత సంఘాన్ని ఏర్పాటు చేస్తుందనీ, వీరు పార్టీ ఎన్నికల సంఘం జాబితాను వివరంగా పరిశీలించి కేంద్ర సంఘానికి నివేదిక సంపుతారనీ 90 శాతం వరకు పార్టీ ఎన్నికల సంఘం సిఫారసులను అంగీకరించటం జరుగుతుందనీ అన్నారు.

కులతత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం పాటించలేదనీ యీ రాష్ట్రంలో వివిధ వర్గాల మధ్య ఐక్యత పాదించకలిగామనీ, ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ విజయం పొందే రోజుకై ఎదురుచూస్తున్నామనీ అన్నారు.

డిసెంబరు 20 నాటికి కాంగ్రెస్ అభ్య

(మిగతా శేష పేజీలో)

అధికమౌతున్న రేడియో దార్శనికశక్తి

సింగపూర్, నవంబరు 16

పెద్ద బిందులో రష్యావారు అత్యాధునిక పరీక్షలు ప్రారంభించినప్పట్నుంచీ అంతకు ముందున్న 18 రెట్లు శాస్త్రీయ అణుశక్తితో పాతం సంభవిస్తున్నదని మలయా విశ్వవిద్యాలయం వారన్నారు. 50 మెగాటన్నులశాంతి ప్రేలుడులో దాదాపుగా యీ అణు రజితోపాతం జరిగిందని అన్నారు. ఇటీవలి ప్రేలుళ్ళపరిణామంగా ఆణ్వీయ అణుశక్తితోపాతంలో యిది యింకా శక్తివచ్చునన్నారు.

(ఏ. ఎన్. ఎన్.)

ఆరునెలల్లోఅల్జీరియాతో రాజీకి రావాలి

ఫ్రాన్సుకు శ్రీ బ్రాహిమూ హెచ్చరిక

సింగపూర్, నవంబరు 16

మరో ఆరునెలల్లో అల్జీరియన్లతో ఫ్రాన్సు రాజీ కుదుర్చుకోకపోతే నియంతృత్వంలో మారిగాని వారిని బలవంతంగా బయటికి ఏ పంచేయటం జరుగుతుందని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ దౌత్యప్రతినిధి శ్రీ లఖార్ బ్రాహిమీ అన్నారు.

ఇక్కడి నుంచి బ్రాహిమీ నేపు బయలుదేరి కౌలాలంపూరు వెళ్తున్నారు.

తిరుగుతూ ఆయన ఢిల్లీ వెళ్లారు. శ్రీలంకకు తన కొత్త హోదాలో రాబోయేముందు ఢిల్లీ, కరాచీలను కూడా సందర్శిస్తారు.

నెహ్రూ రాక వార్తలకు విశేష ప్రచారం

మెక్సికో నగరం నవంబరు 16

మెక్సికో అధ్యక్షుడు శ్రీ లోపెజ్ మాటోస్ మెక్సికో పౌరులు భారత ప్రధాని శ్రీ నెహ్రూకు ఇచ్చిన స్వాగతం వివరాలను అన్ని మెక్సికన్ వార్తా పత్రికలూ పతాక శీర్షికలో ప్రచురించాయి. శాంతి దూతగా శ్రీ నెహ్రూకు లోపెజ్ మాటోస్ స్వాగతం అనే పతాకశీర్షికతో ఒక పత్రిక శ్రీ నెహ్రూ కిచ్చిన స్వాగతం వివరాలను ప్రచురించింది.

ఆల్జీరియన్ ఖైదీల ఇబ్బందులు తీర్చాలి

ఫ్రాన్స్‌కు సమితి జనరల్ అసెంబ్లీ అభ్యర్థన : నిరసనగ సభనుంచి ఫ్రెంచి ప్రతినిధుల నిష్క్రమణ

ఐక్యరాజ్య సమితి, నవంబరు 16

ఫ్రెంచి జైళ్లలో ఉన్న ఆల్జీరియన్ ఖైదీలు నిరశన దీక్షను విరమించటానికి వీలుగా వారి "న్యాయమైన ఇబ్బందులను నివారించాలని" ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఫ్రాన్స్‌ను కోరినది.

ఈ తీర్మానంపై ఓటింగ్ జరగటానికి ముందు దీనిపై చర్చ జరపటానికి జనరల్ అసెంబ్లీ నిర్ణయించి నందుకు ఫ్రాన్స్ సభనుంచి నిష్క్రమించేశారు.

34 ఆసియా ఆఫ్రికా రాష్ట్రాలు ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 62 ఓట్లు వచ్చాయి. 31 దేశాలు తటస్థంగా ఉండిపోయాయి. తీర్మానాన్ని ఎవ్వరూ వ్యతిరేకించలేదు.

వలస వ్యవహారాలపై సభ చర్చజరుపుతున్న సమయంలో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించటం జరిగినది.

పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి సర్ మహమ్మద్ జఫరుల్లా ఖాన్ చర్చ మధ్యలో జోక్యం కలుగజేసుకొని "అత్యవసరమైన అత్యధిక ప్రాముఖ్యంగల అంశం" అని అంటూ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ ముసాయిదా మానవ సంబంధమైన అత్యంత ముఖ్య విషయానికి సంబంధించినదని ఆయన అన్నారు

'అసంబద్ధమైన విషయం'

ఫ్రాన్స్ శాశ్వత ప్రతినిధి ఎం. అర్మండ్ బెర్నార్డ్ మాట్లాడుతూ వలస వ్యవహారాలకు సంబంధించిన తీర్మానానికి బదులుగా ఏమీ సంబంధంలేదని దీనిపై చర్చను ఫ్రాన్స్ వ్యతిరేకిస్తున్నదని అన్నారు.

ఈ సమస్య కేవలం ప్రచారం పొందటం కోసమే ఉద్దేశించబడినదని ఆయన అన్నారు.

"ఈ మధ్య ఆల్జీరియా సమస్య పరిష్కారానికి సమాధానం దొరుకుతుందని నేను నమ్మకం కలిగి ఉన్నాను" అని కూడా అన్నారాయన.

ఆతర్వాత తమ దేశ ప్రతినిధులతో ఆయన సభనుంచి నిష్క్రమించారు.

(యునైటెడ్)

ఆత్మ హత్యలలో కేరళకు అగ్రస్థానం

తిరువనంతపురం, నవంబరు 16

1960 ఫిబ్రవరి 22 నుంచి 1961 సెప్టెంబరు 30 వరకూ కేరళలో 1969 ఆత్మహత్యలు జరిగాయనీ వీటికి పేదరికం, నిరుద్యోగము దారిద్ర్యము నిరక్షరాస్యత మొదలయినవి కారణమనీ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి శ్రీ పి. టి. చాకో వెల్లడించారు.

జాతీయ సమైక్యతా సభ నిర్ణయాల అమలుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో సంఘాలు

ప్రాంతీయ మండలుల సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 16

జాతీయ సమైక్యతా మహాసభ నిర్ణయాలను అమలు చేసేందుకు ప్రాంతీయ, రాష్ట్ర జిల్లా స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రాంతీయ మండలాల సంఘం నేటి తమ ప్రథమ సమావేశంలో నిర్ణయించింది

ప్రాంతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రి సమ్మేళనంగా ఉండే ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా వారు నిర్ణయించారు.

ఈ సంఘం అల్పసంఖ్యాక రాష్ట్రాల వారి రక్షణల విషయమే కాకుండా జాతీయ సమైక్యతాదిన మహాసభ నిర్ణయాలను అమలుచేసే విషయం కూడా పరిశీలిస్తుంటుంది.

రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి వారి నిర్వహణాధ్యక్షతను ఏర్పడుతుంది. ఈయనకు సలహాదారుడుగా ఎగ్జిక్యూటివ్ కార్యవర్గం ఒక ప్రత్యేక అధికారి ఉంటారు.

జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు యీబాధ్యతను నిర్వహిస్తారు.

అఖిలభారతస్థాయిలో ఇంజనీరింగు అభిలాషులు, వైద్యశాఖల నిర్వహణకై ఒక కేంద్రపథకం యీపొందిందని నేటి సమావేశంలో వెల్లడించారు. ఈ పథకాన్ని ఒక వారం ఎదురోజులలో రాష్ట్రాలకు పంపుతారు.

దీనిపై రాష్ట్రాల అభిప్రాయం తెలియచేయమని హోంమంత్రి రాష్ట్రాలనుకోరారు

ఈ సమావేశంలో రాజ్యసభలో మూడింట రెండువంతుల మెజారిటీతో తీర్మానం ముందుగా దేయవలసి ఉండుంది తదనంతరం శాసనం చేస్తారు.

కార్మికశాఖ మంత్రి పదవికి రాజీనామా

కలకత్తా నవంబరు 16

పశ్చిమబంగ కార్మికశాఖ మంత్రి శ్రీ కృష్ణపదరాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వార్త ప్రకటనమంత్రి పొగాకు పరిశ్రమ పెద్ద దేశంలో అమెరికా, చివరేళ్లు తదనంతర భారతదేశం మూడవదిగా పరిగణింపబడుతున్నది. పదునేడుమంది పెద్దవిగా పొగాకు ఎగుమతులంలో 1959 లో భారతదేశం విదేశ మారకపు పొదుపు మొత్తంగా 16 కోట్ల రూపాయలంతటి కొంత మొత్తం సమకూర్చగలిగింది.

పొగాకు గాథ...7

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్ము వరకూ మంచిది

బొంబాయి-57
భారతదేశమంతటి
ఇట్టి పరిశ్రమల్లో
గొప్ప జాతీయ సంస్థ

GT. 707 TBL

పంచాంగం

శుక్రవారం 17-11-1961

శ్రీ ప్లవ సంవత్సర కార్తీకశుద్ధ దశమి రాత్రి 12-23 వరకు పూర్వాభాద్ర రాత్రి 3-1 వరకు. సూర్యోదయం 10-27 మొదలు 11-57 వరకు

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు మంచి వర్తకమూలు మంచి. నూనెదినుసులు మంచి. మిర్చి మంచి. కొబ్బరి తేజి, ధాన్యాలు అవరాలు మార్పు లుండవు

రైతులకు:- పశువులు ఏర్పాట్లు చేయుటకు, పశువులు కొనుటకు మంచిది.

మంచి చెడ్డలు:- ప్రయాణాలకు, నూతన గృహ ప్రవేశములకు కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు, ఉద్యోగ వ్యాపార అభివృద్ధి ప్రయత్నాలకు స్థిరాస్తి పరిష్కారాలకు, అధికారులను చూచుటకు నూతన పరిచయాలకు, సైక్యులేషన్‌కు అనుకూలము.

అదనపు సంతోషాలు:- 8-3-0

ఆంధ్రభూమి

శుక్రవారం నవంబరు 17, 1961

ప్రోత్సహించకూడని నిర్వ్యాపారత

ఇటీవల రాజధానిలో ముస్లిమ్ వక్ఫ్ బోర్డు వార్షిక కమిటీలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో, వక్ఫ్‌బోర్డు, సైతాం ధర్మనిధుల నిర్వహణ నుద్దేశించి మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌గారు చేసిన కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు గమనించ దగినవి; ఆయా పెద్దలు శ్రద్ధగా ఆలోచించ దగినవి.

పని చేయించకుండానే సౌకర్యాలు కల్పించే పద్ధతిని అనుసరించవద్దని శ్రీ లక్ష్మణ్‌గారు బోర్డుకు సలహా చెప్పారు. తగిన పని చేయనిదే ప్రజలకు అవసరాలు తీర్చే పద్ధతివల్ల సహాయం పొందేవారికి ఆత్మగౌరవం పెంచడమే కాక, అనేక క్లిష్టసమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. అనగా పని చేయగల్గినా, నిర్వ్యాపారతతో, ఇతరుల సహాయం మీద ఆధారపడి కాలక్షేపం చేసేవారిని సంఘం ప్రోత్సహించకూడదని మంత్రిగారి తాత్పర్యం.

ఆయన సలహాలో కొత్తదనం ఏమీ లేక పోవచ్చు దానిని పదేపదే హెచ్చరించవలసిన అవసరం మాత్రం నేటి భారతదేశంలో ఉన్నది మనకున్న అమూల్యమైన సంపద అపారమైన మనుష్య శక్తి. కాని అది సద్వినియోగం కావడం, లేదు. పని చేద్దామని సంసిద్ధంగా ఉన్నా పనిదొరకని కోట్లకొలదీ నిరుద్యోగుల మాట అటుంచుదాము. నిస్సందేహంగా అది తీవ్రమైన సమస్య. ధర్మం పేరిట. పుణ్యం పేరిట నిర్వ్యాపారతను, పరాన్న భుక్కులను ప్రోత్సహించరాదనేదే లక్ష్మణ్ గారి భావం.

కొద్ది రోజుల క్రితం రాజధానిలోనే వేరొకసభలో, యోగశాస్త్ర ఔన్నత్యాన్ని వివరిస్తూ డాక్టర్ జి ఎస్. మేల్కోటే గారు భారతదేశంలో ఇవాళ కనీసం ముప్పయి లక్షల సాధువులూ సన్యాసులూ ఉన్నారని తెలియ చేశారు. ఆ పరివ్రాజకులను సంఘం గౌరవంగా చూడవలసి ఉన్నదనీ, యోగశాస్త్ర ఔన్నత్యాన్ని వారు భద్రపరుస్తున్నారనీ, అన్నారు. అంతటితో ఆ సాధువుల సమస్య సాంఘిక శాస్త్రం నుండి మత, ఆధ్యాత్మిక రంగంలోకి పిరాయించ బడింది. అప్పుడు ఆర్థిక సాంఘిక దృక్పథంతో ఆ సాధువుల సమస్యను పరిశీలించడం కష్టమూ, సున్నితమూ అవుతుంది.

అనులక్షమైన నైపుణ్యం గల భారత దేశ జీవనంలో, అనేక మత సంస్థల, దేవాదాయ, ధర్మాదాయ నిధుల నిర్వహణలు ఏరీతిగా ఉండాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా శ్రద్ధగా పరిశీలిస్తున్నది. హిందూ దేవాదాయ ధర్మాదాయ, స్థితి గతులను వివరంగా సమీక్షించి, దేశం అంతటికీ వర్తించే కొత్త చట్టాన్ని రూపొందించడానికి సూచనలివ్వడం కోసం, డాక్టర్ సి పి. రామస్వామి అయ్యర్ ఆధ్వర్యాన ఒక కమిటీ ఏడాది నుండీ దేశమంతటా పర్యటించి, సమాచారం సేకరిస్తున్నది.

మొన్న షిల్లాంగ్‌లో ప్రసంగిస్తూ, డాక్టర్ రామస్వామి అయ్యర్‌గారు, హిందూ దేవాలయాల ఆదాయాలు కొంత వరకూ దుర్వినియోగం అవుతున్నవని అంగీకరించారు. దేశం మొత్తంలో సుమారు ఏభై వేల దేవాలయాలు వున్నాయట అందులో వెయి ధనికమైనవనీ, ఒక వంద దేవాలయాలు అత్యంత ధనికమైనవనీ, డాక్టర్ అయ్యర్ అన్నారు. మొత్తం హిందూ దేవాలయాల సాలీనా ఆదాయం అయిదు కోట్ల రూపాయలట.

హిందూ దేవాలయాలు సంఘసేవ సూత్రాలపై నడచి, తమ ఆదాయాలను విద్యావ్యాప్తి మొదలయిన కార్యక్రమాలకు వినియోగించడం అభిలషణీయమైనదని డాక్టర్ అయ్యర్ అభిప్రాయం. ఆదిలో హిందూ దేవాలయాలు అందుకే ఉద్దేశింప బడ్డాయి. హిందూ మతంలో మొదట దేవాలయాలనేవి (నేడున్నరీతిలో), లేవు. గౌతమ బుద్ధుడు బౌద్ధ మత ప్రచారం కోసం 'ఆరామాలను' స్థాపించి, అక్కడ పరివ్రాజకులను నెలకొల్పి, వారి చేత మత ప్రచారంతోపాటు ప్రజలకు ఉచిత వైద్య సహాయం, విద్యాబోధ చేయించేవారు. ఆ విధంగా బౌద్ధులు ప్రజలను ఆకర్షించడం చూసి, హిందూ మతాచార్యులు, వారినను కరించి దేవాలయాలు స్థాపించారు. ఉచిత వైద్యం, విద్యాబోధనా, ఏర్పాటుచేశారు. ఆ విధంగా దేవాలయాలు ఆధ్యాత్మిక ప్రబోధంతోపాటు సాంఘిక సేవ కూడా చేసేవి.

సహస్రాబ్దాలు గడిచాక, నేటి సాంఘిక విలువలు, ప్రయోజనాలు, ఒక కొత్త పరిణామ ఘట్టంలోకి వచ్చాయి. ఏ మతానికి చెందిన వయినా దేవాలయాల ఆధ్యాత్మిక ప్రయోజనం నేటికీఅత్యవసరం. ఆయా ప్రయోజనాన్ని అవి నిర్వర్తిస్తునే ఉన్నాయి. వాటి పరిరక్షణకూ, అభివృద్ధికీ ప్రభుత్వం ఎప్పుడూ తోడ్పడుతుంది. కాని వాటి ఆదాయాలను నేటి సాంఘిక వ్యవస్థలో ఏవిధంగా సద్వినియోగ పరచవచ్చుననేదే ప్రభుత్వం పరిశీలిస్తున్నది

దేవాదాయ ధర్మాదాయాలు నిర్వ్యాపారతను పెంచకుండా, మానవుడి ఆత్మ గౌరవాన్ని పెంపొందించి సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని మాత్రమే కొండా లక్ష్మణ్‌గారు గాని డాక్టర్ రామస్వామి అయ్యరు గారు గాని అభిలషిస్తున్నారు "భారత సాధు సమాజ్" వారు సైతం మన పంచవర్ష ప్రణాళికల విజయానికి యథాశక్తి కృషి చేస్తామని ప్రకటించారు. "కృషితో నాస్తి దుర్భిక్షం" అనేది ఆర్ష సూత్రం. సంఘంలో నైతిక, ఆధ్యాత్మిక విలువల, పునరుద్ధరణకు దేవాలయాలెంత అవసరమో, వాటి ఆదాయాలు నిర్వ్యాపారులు సుఖపాయానికికాక, సాంఘికాభ్యున్నతికసద్వినియోగ పడడమూ అంతే అవసరం.

అమెరికా, సోవియట్ ప్రతినిధుల మర్షణ

—:(o):—

అణ్వస్త్రనిషేధ సమస్యపై రాజకీయసంఘం చర్చ

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 16

సమితి ప్రధాన రాజకీయ సంఘంలో నిన్న నిరాయుధీకరణ చర్చలు ప్రారంభమైనప్పుడు అణ్వస్త్ర పాటవ పరీక్షల సమస్యపై రష్యా, అమెరికాల ప్రతినిధులు పరస్పరం నిశితంగా విమర్శించుకున్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధిస్తూ చట్ట పరిధిలోనికి వాటిని ప్రవేశపెట్టాలని కోరుతున్న రాజకీయ సంఘం తీర్మానాన్ని ఇరవర్గపు అమెరికాకు మాకు లోబడించే హక్కుయున్నదా అని రష్యా విదేశాంగ మంత్రి శ్రీ వెలిరిన్ జోరిన్ అన్నారు

"పరీక్షల మారుపేరియంను ఉల్లంఘించి అణ్వస్త్ర పరీక్షలు జరిపిన రష్యా, ఇప్పుడు తనిఖీకు లేని మాట పేయం వర్తిస్తాదనను అమెరికా వ తిరేకిస్తున్నదని ఆరోపిస్తున్నది. ఒప్పందంపై సంతకాలు చేయకపోవడానికి అమెరికా సిద్ధంగా వుంది.

ఈ సమస్యలు ఆరోపణలు మానుకుని మనం అసలు సంగతికి వదాం" అని ఆమెరికా ప్రతినిధి అడాయ్‌స్టీ వెన్సన్ అన్నారు.

సంప్రదింపులను తరిగి పెంటనే ప్రారంభించాలని అంతకుముందు శ్రీ జోరిన్, శ్రీ వెన్సన్‌లు విజ్ఞప్తి చేశారు ఈ సంప్రదింపులు ఏ విధంగా ప్రారంభం అవ్వాలి అన్న అంశంపైన మాత్రం భేదాభిప్రాయాలు వారిద్దరి మధ్య వున్నాయి.

కమ్యూనిస్టు వర్గం, తటస్థ వర్గం, పశ్చిమ దేశాల వర్గం ఈ మూడు వరలకూ ప్రాతినిధ్యం వుండేలా సంఘాన్ని విస్తరించాలని శ్రీ వెన్సన్ పునరుద్ఘాటించారు

ఈ ప్రతిపాదనను పాలా ఎట్టిన దేశాలు ఆంగీకరించవు అని శ్రీ వెన్సన్ అన్నారు ఇకముందు జరిగే నిరాయుధీకరణ చర్చలు ఏ పద్ధతిన ఏ మార్గాలపైన జరగాలి అన్న అంశంపైన అమెరికా-రష్యాలకు దక్కున్న ఒప్పందమే ప్రోత్సాహజనకంగా వుంది

ఈ ఒప్పందాన్ని పశ్చిమ ప్రతినిధి పక్ష దృఢీకరించాలని కోరే తీర్మానాన్ని ప్రతిపాదించడంలో రష్యా తో కలవనని అమెరికా తమ త్వరలోనే ప్రతిపాదిం చనున్నవని శ్రీ జోరిన్ అన్నారు

రష్యా-అమెరికాల ఒప్పందాన్ని దృఢీకరించి సంప్రదింపులు వెంటనే ప్రారంభించాలని సిఫారసు చేయడంద్వారా రాజకీయ సంఘం పెంటనే చర్యకు తీసుకోవాలని శ్రీ వెన్సన్ అన్నారు.

ఇక జాగు చేయకుండా జర్మన్ ఒడంబడికను గురించి పశ్చిమ రాష్ట్రాలు ఒక ఒప్పందానికి రావాలని శ్రీ జోరిన్ అన్నారు

మెదక్ జిల్లాలో రవీంద్రి శతజయంత్యుత్సవాలు

నాటక ప్రదర్శనలు, హోటల్ నిర్వహణ

సిద్దిపేట నవంబరు 16

మెదక్ జిల్లా రవీంద్ర శతజయంతి ఉత్సవాలు ఈ నెల 3, 4 5 తేదీలలో సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో వైభవంగా జరిగాయి

మొదటి రోజున కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ ఆచంట జానకిరామ రవీంద్ర సందేశాన్ని వివరించారు.

కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ వరాశరం గోపాల కృష్ణమూర్తి "మహాకవి-రవీంద్రుడు" అంశంపై ప్రసంగించారు.

రాత్రి కళాశాల అధ్యాపకులు "పిడికిలిలో" నాటకాన్ని విద్యార్థులు రవీంద్రుని "బలిదానం" నాటికను ప్రదర్శించారు.

రెండవ రోజున చిత్ర లేఖన వ్యాసరచనా పోటీలను నిర్వహించారు.

ఆఖరు రోజు సాయంత్రం జరిగిన బహిరంగ సభలో జిల్లా కలెక్టరు, శ్రీ పి.యస్.యస్. శర్మ, శ్రీ కె. పురుషోత్తం, శ్రీ దిగవల్లి సూర్య ప్రకాశరావు రవీంద్రుని ప్రస్తుతించారు

ప్రభుత్వ పౌర సంబంధ శాఖ చలన చిత్ర ప్రదర్శనను ఏర్పాట్లు చేసింది

కుమారి సీత, కుమారి అన్నపూర్ణలచే గాన కచేరి జరిగింది. హైదరాబాద్ నృత్య నిలయం వారు కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు.

పాఠశాల విద్యార్థులు "కాబూలి వాలా" నాటిక ప్రదర్శించారు శ్రీమతి గొంతశ్వర చరణ్ ఏకపాత్రాభినయం చేశారు.

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు.

వ్యాసరచన (ఆంగ్ల) శ్రీ కె. రామకృష్ణ శర్మ (ప్రథమ) శ్రీ ఎమ్. రాధాకృష్ణరావు (ద్వితీయ).

తెలుగు: శ్రీ ఎమ్. సాలగ్రామం (ప్రథమ) శ్రీ లక్ష్మీనరసయ్య - జహీరాబాద్ - (ద్వితీయ).

హిందీ: శ్రీ కె. అంజయ్య (ప్రథమ) శ్రీ మానవరెడ్డి (ద్వితీయ)

ఉర్దూ: శ్రీ రాజ్ మహమ్మద్ (జహీరాబాద్). విద్యార్థినులకు-కళాశాల విద్యార్థులకు శ్రీ యస్ సుదర్శన్ (ప్రథమ) కుమారి సుచరిత (ద్వితీయ).

ఉన్నత పాఠశాల విద్యార్థులకు- శ్రీ పి జహీర్‌లాల్-సిద్దిపేట (ప్రథమ) శ్రీ శేషాద్-దుబ్బాక-(ద్వితీయ).

చిత్రలేఖనము

శ్రీ లాలచందర్ (సిద్దిపేట) శ్రీ కాజా మొయినుద్దీన్ శ్రీ మహమ్మద్ అబ్దుల్లా (భోగపేట) శ్రీ జి. పాండురంగం.

జూనియర్ లేనిన్ పాఠశాల వ్యాసరచన: శ్రీ యస్. విజయమోహన్, వక్తృత్వపరనము శ్రీ యస్ నాగేంద్రనాథ్, కుమారి బహుమతులు పొందారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమావేశాలు

హైదరాబాదు, నవంబరు 15

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమావేశాలు హైదరాబాదు శాసన సభా భవనంలోని అసెంబ్లీ హాలులో 1961 నవంబరు 10, 11, తేదీలలో శ్రీ కె అచ్యుతరెడ్డి అధ్యక్షతన జరిగాయి. స్థానిక పరిపాలన, ప్రజారోగ్య అంశాలకు సంబంధించిన ఉప సంఘం 1960 వ. సం. వు. హైదరాబాదు హౌసింగ్‌బోర్డు (ఆంధ్రప్రదేశ్ విస్తరణ సవరణ) బిల్లుపై సమర్పించిన నివేదికను యీ సమావేశంలో కొన్ని సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించారు.

తెలంగాణ సర్వీసులపై విడుదల చేయబడిన "శ్వేత పత్రము" నకు సంబంధించిన ఉప సంఘం సమర్పించిన ప్రథమ, తృతీయ అనుబంధ నివేదికలనుకూడా యీ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు

ప్రావిడెంటుఫండు సవరణ నిబంధనలు

హైకోర్టులో రైసుమిల్లర్ల రిట్ దరఖాస్తు

హైదరాబాద్, నవంబర్ 15

50 అంతకు మించిన పనివారితో పనిచేస్తున్న రైసుమిల్లులకు ప్రావిడెంటు ఫండు సవరణ నిబంధనల వర్తింపును సవాలు చేస్తూ తూర్పు, గోదావరికి చెందిన శ్రీ వల్లూరి అప్పారావు ఇతర రైసుమిలు యజమానులు కలిసి హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.

తమ మిల్లుల్లో 20 మంది మాత్రమే పనివారున్నారని మిగిలినవారు కాజువల్ లేబరని మిల్లర్ల వాదన

ఈ రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ యస్. శేషాచలపతి ప్రవేశపెట్టు కొంటూ తాత్కాలిక ఇంజంక్షన్ ఇచ్చారు. శ్రీయుతులు బి. బాలయ్య, బి. వెంకటరావు దరఖాస్తు దారుల తరపున వాదించారు.

ఊరూరా ప్రధాని జన్మదినోత్సవాలు

భద్రాచలం

వర్ధంతి నెహ్రూ జన్మదినోత్సవం వర్ధిల్లాలి వందేళ్ళు ఉన్నత పాఠశాలలో జరిగింది. స్థానిక శాసన సభ్యులు వరాకొమ్ము ఎగురు వేశారు. సాయంత్రం జరిగిన బహిరంగ సభకు స్థానిక దేవాలయ ఎక్జిక్యూటివ్ ఆఫీసరు అధ్యక్షత వహించారు. పదవురు వక్తలు సంగీతం, నృత్య ప్రదర్శనలు జరిగాయి.

* * *

రామగుండం

స్థానిక బాల మందిరి కార్యాలయంలో బాలల దినోత్సవం, నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది. శ్రీ విద్యాసాగరి శ్రీ రమణారెడ్డి ప్రసంగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పోటీలను జరిపి బహుమతులను పంచి పెట్టారు

ఆంధ్రప్రదేశ్ బుక్‌డిస్ట్రిబ్యూటర్స్ నిర్వహించిన బాల వ్యాసపోటీలో మూడవ బహుమతి పొందిన శ్రీ రఘురాంరెడ్డిని అభినందించారు.

* * *

విజయవాడ

పట్టణ కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన నెహ్రూ జయంత్యుత్సవాలు జయప్రదంగా జరిగాయి. ప్రీడోత్సవాలను నిర్వహించారు "ఆంధ్రప్రభ" సంపాదకుడు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య బహుమతి ప్రదానం చేశారు. స్థానిక శాసనసభ్యుడు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మద్దుపల్లి పట్టి ప్రసంగించారు.

శ్రీనివాసమహల్, వినోద, విజయ థియేటర్లలో, సాంస్కృతిక కార్యక్రమాలు నాటక చిత్ర ప్రదర్శనలు జరిగాయి.

పురపాలకసంఘం ఆధ్వర్యాన బాలల దినోత్సవం జరిగింది. పట్టణంలోని 60 పాఠశాలల విద్యార్థులు యీ ఉత్సవాలలో పాల్గొన్నారు. సాంస్కృతిక పోటీలలో గెలిచిన పిల్లలకు శ్రీమతి నిర్మలారెడ్డి బహుమతులను పంచి పెట్టారు.

రాజమండ్రి

ప్రధాని నెహ్రూ 72వ జన్మదినోత్సవం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక సేవా సమితి "బాలవిహార్" ను ప్రారంభించింది. పిఠాపురం కలెక్టరు శ్రీ కె. ఎం. అహమ్మద్ ప్రారంభోత్సవం చేశారు, సేవా సమితి ఉపాధ్యక్షుడు శ్రీ దామెర్ల వెంకటరావు అధ్యక్షత వహించారు శ్రీ అహమ్మద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి శ్రీమతి ఉండవల్లి లక్ష్మి సుబ్బారావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. బి నాగేశ్వర రాజపురపాలక సంఘపు అధ్యక్షులు శ్రీ పిడమర్తి వెంకటనరసింహం ప్రసంగించారు.

పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో ఏర్పాటయిన సభకు శ్రీ నలమూరి పోతరాజు అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

స్థానిక రెడ్‌క్రాస్ కార్యాలయంలో శ్రీయుతులు కె. ఎం. అహమ్మదు, పోతా వ్రగడ సూర్యనారాయణ ఆధ్వర్యాన బాలల దినోత్సవాలు జరిగాయి.

* * *

మధిర

మధిర పట్టణంలో నెహ్రూజీ 73 జన్మదినోత్సవ సందర్భంలో బాలికాపాఠశాల నెంటల్ హైస్కూలు, జిల్లాపరిషత్ స్కూలు విద్యార్థులు తదితరులు కలసి ప్రదర్శనలో పాల్గొన్నారు. తరువాత ఆదర్శ స్కూళ్ళయందు విద్యార్థులచే బహిరంగసమావేశం ఏర్పాటు చేశారు, హైస్కూలులో సమావేశానికి సంబంధించిన పోటీలు నిర్వహించారు.

నెహ్రూజీ రిపాంనాదకీయ వారి కుటుంబము యొక్క దేశాలలో మనగౌరవం ఎంతవరకు అభివృద్ధిచేసినది, బాలుడు చక్కగా ప్రసంగించాడు సదానందరావు హైస్కూలు అధ్యక్షులు బాలురకు విస్తరి పెట్టడం పంచి పెట్టారు (స్వ. వి.)

* * *

దెందుకూరు

మధిర తాలూకా దెందుకూరు గ్రామంలో నెహ్రూజీ జన్మదినోత్సవ సందర్భంగా ఉదయం పిల్లలందరూ పైకి బడిస్కూలులో సమావేశమై నెహ్రూ జీ జీవితాన్ని గురించి ప్రసంగించారు. ఉపాధ్యాయులు అమ్మల్లోనుండని మహాపురుషుని విద్యాసిని ప్రసంగించారు. సమావేశానంతరము విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

హైకోర్టు కొత్త జడ్జి శ్రీ వెంకటేశం

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన శ్రీ వెంకటేశం 1908 మే నెల 9వ తేదీన నిజాంపట్నం జిల్లా చోడవరంలో జన్మించారు. ఆయన తండ్రి స్వర్గీయ శ్రీ శ్రీధరరావు చోడవరంలో న్యాయవాది వృత్తిలో గడిపారు. శ్రీ వెంకటేశం విద్యాభ్యాసంలో కాలిదళ విశాఖపట్నంలో గడిపినది. విజయనగరంలో సివిల్ ఆర్. కాలేజిలో పట్టభద్రులైనారు. మద్రాస్ యూనివర్సిటీలో బి యల్. యస్. యల్ పట్టాలు పుచ్చుకొన్నారు

1930 నుంచే 42 వరకు శ్రీ వెంకటేశం నిజాంపట్టణం జిల్లాకోర్టులో ప్రాక్టీసు చేశారు. 1936 నుంచి 42 వరకు ఆంధ్ర యూనివర్సిటీ న్యాయకళాశాలలో పార్టీటైమ్ లెక్చరరుగా పనిచేశారు 1942-1950 వరకు మద్రాస్ న్యాయకళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. 1942 నుంచి ఆయన మద్రాస్, ఆంధ్రహైకోర్టులలో ప్రాక్టీసు చేస్తున్నారు మద్రాస్ రాష్ట్ర భూమి ఉపకార బ్యాంకుకు పెక్కు సందర్భాలలో న్యాయవాదిగా వ్యవహరించారు. మద్రాస్ ఉస్మానియా డిగ్రీ నాగపూర్, ఆంధ్ర ఉస్మానియా విద్యాలయాలలో పరీక్షకులుగా వ్యవహరిస్తున్నారు.

"పర్యటించెలా" అయన రచించిన గ్రంథాన్ని దేశంలోని పెక్కు యూనివర్సిటీలలో ప్రామాణిక పాఠ్య గ్రంథంగా పరిగణిస్తున్నారు తెలుగు భాషాసమితి ప్రచురిస్తున్న ఆంధ్రపదకోశ సర్వస్వంలో వాణిజ్య పరిభాషాన్ని ఆయన రచించారు. 1956 సంవత్సరం నుంచి మద్రాస్ లా జర్నల్ వారు ప్రచురిస్తున్న ఆంధ్ర పీక్షిరిపోర్టు కు ఆయన సంపాదకుడుగా వ్యవహరిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులలో బారిస్టర్ న్యాయవాదిగా ఆయన ఎన్నికైనారు.

ఆరోగ్యకేంద్రాల స్థాపనకు వైద్య సిబ్బందికొరత ఆటంకం

—:(o):—

కావలిలో రాష్ట్ర ప్రణాళికల మంత్రి వివరణ

[ఆంధ్రభూమి ప్రతినిధి]

నెల్లూరు, నవంబరు 16

రాష్ట్రంలో తగినంత వైద్య సిబ్బంది లభ్యం కానందున 60 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాపనను వాయిదా వేయవలసి వచ్చిందని ప్రణాళికల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి కావలిలో నిన్న వెల్లడించారు.

కావలి పంచాయతీ ఆయుర్వేద ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేస్తూ శ్రీ పి. రంగారెడ్డి ఇంకా ఇలా అన్నారు. రాష్ట్రంలో 334 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. 1963 నాటికి యీ సంఖ్య 445 వరకూ పెరుగుతుంది. అంటే 40, 45 వేల ప్రజలకు ఒక ఆరోగ్యకేంద్రం వుండగలదన్న మాట.

ప్రస్తుతం తాలూకా స్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ వున్న హాస్పిటల్స్‌కూ, డిస్పెన్సరీలకు అదనంగా ఈ కేంద్రాలుంటాయి. అన్నిటికీ డాక్టర్ల కొరతకూడా దాదాపు తగ్గగలదు

కావలి పంచాయతి ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి అయిన ఖర్చు సంతా శ్రీ స్వామి శేషాచలం శెట్టి భరించారు.

ఉదారంగా విరాళం ఇచ్చినందుకు శ్రీ శేషాచలం శెట్టిని ప్రణాళిక మంత్రి అభినందించారు.

శంకుస్థాపనోత్సవం సందర్భంగా జరిగిన సభకు శ్రీ పి రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు ఆయుర్వేద అసుపత్రికి అనుబంధంగా ఎనిమాతి కేంద్రాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం పంచాయతి రైట్రికీకి నూతన భవనం నిర్మించే నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయమని మంత్రికి కావలి పంచాయతి విజ్ఞప్తి చేసింది.

పంచాయతి కనుక తనవాటా వ్యయాన్ని కూడ భరిస్తే చేయగల్గినంత సహాయం ప్రభుత్వం చేస్తుందని ప్రణాళిక మంత్రి హామీ ఇచ్చారు.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ

హైదరాబాద్, నవంబరు 16

హైదరాబాద్ హిందీ ప్రచార సభ వారు గత సెప్టెంబరులో నిర్వహించిన హిందీ శిక్షణ కోర్సు పరీక్షలు ఈ దిగువ ప్రదేశాలలో

థియరీ

ద్వితీయ శ్రేణి 2 6 8 15 39 46 తృతీయ శ్రేణి: 4 10 26 40 44 45.

పరీక్ష పూర్తి చేసినవారు: 11 12 20 22 23 24 36 47.

ప్రాక్టికల్స్

తృతీయ శ్రేణి: 11 12 16 20 22 23 24 36 47.

పూర్తిచేసినవారు: 2 6 8 10 15 28 39 40 44 45 46.

25 మరియు 26 నంబర్లు కల అభ్యర్థుల పరీక్షలు ఆపివేయబడినవి.

ఆస్పత్రులసంఘటనలపై విచారణ అవసరం

వైద్య సిబ్బంది సంఘ అభ్యర్థన

హైదరాబాద్, నవంబరు 15

ఆంధ్రప్రదేశ్ వైద్యాలయాల సిబ్బంది మూడవ సమావేశం ఎలూరులో ఈ నెల 11 12 తేదీలలో సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. వి భద్రం అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని వివిధ వైద్యాలయాల నుండి 75 గురు ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు

కార్యదర్శి శ్రీ కె గురుమూర్తి నివేదికను చదివించారు.

జటిల, గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువును కుక్క యీడ్చుకపోయిన విషయంపైన విశాఖపట్నం కె. జి యం. ఆస్పత్రిలో శ్రీ రోగి మరణించిన సంఘటనపైన రూ 1200 ల విరాళం చేసే రోడియా నూదులను దొంగిలించిన ప్రభుత్వ వైద్యులు జరిపించవలసిందని సమావేశం తీర్మానించింది.

మచిలీపట్నం ఆసుపత్రి దొంగిలించబడిన బట తిరిగి దొరికినందున, సిబ్బందినుండి వసూలు చేసిన రూ 300 లను తిరిగి యివ్వవలసిందని కూడా సమావేశంలో తీర్మానించారు.

పరోక్ష తీర్మానంలో సిబ్బంది జీవన పరిస్థితులను మెరుగుపరచడంలో సిబ్బంది సంఘం వహించవలసిన కర్తవ్యాలు కూడ చర్చించారు.

గాంధీస్మారక గ్రంథాలయం

సికింద్రాబాదు నవంబరు 15

గాంధీ స్మారక గ్రంథాలయ 12 వ వర్షనత్సవ సమావేశం ఇటీవల జరిగినప్పుడు శ్రీ పి అనంత బుచ్చన్న అధ్యక్షుడుగా ఎన్నికైనారు శ్రీ యు రా సరిపల్లి రావు ఉపాధ్యక్షులుగాను శ్రీ పి. వి హనుమంతరెడ్డి కార్యదర్శి కోశాధికారిగాను శ్రీ కె ఎన్నన్నకోపాల్, శ్రీ డి. సూర్యనారాయణ కార్యదర్శి సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నికైనారు.

జనవాణి

దేవాలయాలలో యాత్రికులకు సౌకర్యాలు

ఆర్యా,

ఎత్తుగడ ప్రభుత్వము వారు దేవాలయములందు పనిచేయుటకు గావించి యాత్రికుల కొరకు సౌకర్యములు కల్పించవలెనని తలచి హుకుమతోనైనను కలిగి యుండి తిరిమనగిరి జిల్లా హుజూర్ నగరు తాలూకా యందు శిలాక్షేత్రములు కలయుము గల కొత్త కొండ వీరభద్ర స్వామివారి దేవాలయము, రామల ఇల్లెంద కుంటయందలి శ్రీరామ చంద్రమూర్తి వారి దేవాలయములు సుప్రసిద్ధ క్షేత్రములయ్యు కొత్త కొండ వీరన్న ప్రజలకు ప్రత్యక్ష ఇలవేల్పుగా నాజాత్కారం మొదలగు నట్టియు ఇల్లెందకుంటయందు మూర్తీభవించియున్న సీతారామ లక్ష్మణ విగ్రహములు స్వయంభువులని గుర్తుకెక్కిన దివ్య క్షేత్రము లందలి కల్యాణోత్సవ సమయములలో (పౌష్యమాస మందలి సంక్రాంతి, చైత్రమాసము నందలి శ్రీరామ నవమి) స్వామి వార్లకు సాలీనా ఆదాయం 20 వేల రూపాయలకన్నవుటకు ఉత్సవ సందర్భమున సంగ్రహించు యాత్రికులు అనచేయుటకు ధర్మశాలలు, భోజన సదుపాయములు క్షేమవిగు అన్నవస్త్రములు, రాక పోకల సౌకర్యములు లేనందువల్ల ప్రజల వేలయిక్కట్టులు పాలగుచున్నారను విషయము ప్రభుత్వము వారి దృష్టికి దూరమైనది

దేవాలయము లందు పెరిగిన విశిష్టముగా లభించు ఆదాయముతోపాటు ప్రజలకు వివిధ రకములైన సౌకర్యము లొనరించుట గూడ యావశ్యకమే గావ కల్యాణోత్సవ సంకీర్తనములలో పిల్చేయు ప్రజలకు ఉచిత రీతిని పదుపాయము లొనరించ వలసినదిగా మనవిచేయడ మైనది

కావూరు శ్రీరాములు (రామమూర్తి).
కమలాపురం.

* * *

బాలసాహిత్య రచనాలయంలో అన్యాయం

ఆర్యా,

కేంద్ర ప్రభుత్వం బాలసాహిత్య రచయితలను తయారు చేయడానికి పై కేంద్రంలో 20 మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అందుకుగాను పెట్టి అరు నెల 30 వ తేదీన శిక్షణ పొందగోరి వారి నుండి అభ్యర్థన పత్రాలను ఆక్టోబరు 7వ తేదీలోగా అంద జేయాలని కోరారు.

ఈ కొద్ది గడువులో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుండి అభ్యర్థన పత్రాలు అందుతాయని ఆశించడం అసంభవం. ఈ కొద్ది గడువు ఇవ్వడం వల్ల పోక్కా కొత్త కొత్త మార్గం కూడాను అని వారి ఉద్దేశ్యం కావచ్చు. ఇంటర్వ్యూ రోజుకంటా నెలక్షణ చేసిన అర్జీ. నెం 91/ఇ3/ఎస్ 4/61 తేదీ 14-10-61 అభ్యర్థుల పట్టికను చూస్తే ఎవరైనా ఆశ్చర్య పడక మానరు. ఏ అర్హుగిరాన్ని పరిశీలించకుండా నెలక్షణ జరిపిందో అర్థంకాదు. కాని పై పట్టికను పరిశీలిస్తే తమతమ బందువులను అల్లుళ్లను పంపుకున్నారనుట ధృవపడక మానదు. డైరెక్టరుగారి బంధువు నాకర్తె కే. డైరెక

శ్రీకాకుళం జిల్లా పొగిరిలో కుష్ఠు ఆసుపత్రి స్థాపన

హైదరాబాదు నవంబరు 16

శ్రీకాకుళం జిల్లాలోని పొగిరి గ్రామంలో డెన్మార్క్ శరణార్థుల ఆర్థిక సంస్థ సహాయంతో కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రం స్థాపన త్వరలో జరుగనున్నది.

కోపెన్ హేగన్ నగరానికి చెందిన కుష్ఠువ్యాధి చికిత్సా సంఘం అధ్యక్షులు శ్రీకాకుళం జిల్లాలో పలు పాఠశాలలను సందర్శించి పొగిరి గ్రామాన్ని కుష్ఠు ఆసుపత్రికి తగిన స్థలంగా నిర్ణయించారు.

దేనికి సంస్థ ప్రతినిధి వెంట ప్రసంద ఆరోగ్యశాఖ సలహాదారు డాక్టర్ హామర్ జర్మ్, గాంధీ స్మారక కుష్ఠువ్యాధి నివారణ సంస్థ అధికారి డాక్టర్ దేశికన్ యమ్. యల్ శ్రీ టి రామచంద్రన్ పర్యటించారు. వారు ఈ నెల 8వ తేదీన పొగిరి గ్రామాన్ని సందర్శించారు.

ఆసుపత్రి నిర్మాణానికై పొగిరి గ్రామంలో ఏడు ఎకరాల భూమిని కొనుగోలు చేసి పట్టా శ్రీ రామదాస్ నేడు విలేకరులకు గోష్ఠిలో అన్నారు (పి. టి. ఐ.)

పంజాబీ భాషకు 60 వేల క్రొత్త మాటలు

పాటియాలా నవంబరు 16

పంజాబు ఎలుగుపు భాషా శాఖ వారు గత కొద్ది సంవత్సరాలలో 60 000 క్రొత్త పంజాబీ పదాలను సృష్టి చేసింది వీటిలో బాలామృతం ప్రసిద్ధ వ్యవహారాలలో పరిపాలనలో ఉపయోగించి అనేక విషయాలకు సంబంధించి ఉంటాయి ఒక ఏడాదికి నిఘంటువు తయారైనది వర్తమాన ఆర్థికవత్సరం యిది వెలువడుతుంది. (సమాచార్)

సర్వరాయపేటలో విద్యుచ్ఛక్తి సరఫరా లోపాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సర్వరాయపేట, నవంబరు 16

గత 4 మాసములుగా సర్వరాయపేట పట్టణ పీఠులో విద్యుచ్ఛక్తి సరిగా వెలగటంలేదు. వర్షం దినం గంటలకొలది. పట్టణము చీకటిమయ మౌతున్నది. ఇటీవల మునుపు నెలదినములనుండి మెయిన్ రోడు ఫ్లుక్సు దాదాపు పట్టణములంతా లైట్లు వెలగటంలేదు. ఈ సంవత్సరము వర్షాలు మేలు మూలకు, పట్టిపోయి, నీటికొఱకు ప్రాణాలు ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళి విధి తెచ్చుకొనవలసి వస్తున్నది చీకటిలో ఇబ్బందియైన పడవలసివస్తున్నది. దొంగతనములు, జట్కాలు వగైరా చీకటిలోధీకొని ప్రమాదములు జరుగుచున్నవి దొంగతనములుకూడా జరుగుచున్నవి ఈ వారంలో ఒక భాగ్యములో సుమారు రు 1600/- విలువ చేసే బిగడు నగలు దొంగలు యెత్తుకొని పోయారు

ప్రతి దినం ఈ విధంగా ఎలక్ట్రిసిటీ [illegible] స్థానిక పట్టణాలలో ఉద్యోగులు [illegible] పట్టణములో ధర్మ ఆసుపత్రి [illegible] పథకాలలో పనిచేయు వారిని [illegible] ఇటీవల సరఫరా చేసున్న ఎల [illegible] జబ్బులు ఘంటిలిగానే, కొంచి [illegible] మాదిపోతున్నాయని అనిపిస్తుంది [illegible] సరఫరా కావటంలేదని చెప్పుచున్నారు.

సుమారు 26 సంవత్సరములు క్రిందట ఒక ప్రెసిడెంటు కంపెనీవారుమంది ప్రభుత్వమువారు స్వాధీన పరచుకొనినారు [illegible] వారు పనిని పైరి గమ్ము ఇత [illegible] మార్చలేదు పాతబడి ఆ వైర్లు దెబ్బ తిన్నవి తె యుచున్నవి

విదు తిచ్చు [illegible] వెంటనే తగు చర్య తీసుకొని ఈ పట్టణానికి విద్యుత్ సరఫరా సంతృప్తిగా జరుగునట్లు చూడాలని ప్రజలు వాంఛిస్తున్నారు.

ఎక్స్‌ప్రెస్ రైలు గూడ్సు రైలు ఢీ

12 మందికి గాయాలు

ఢక్కా, నవంబరు 16

ఇక్కడకు 88 మైళ్ళ దూరంలో వున్న ఈశ్వరదీ జంక్షన్‌లో ఒక ఎక్స్‌ప్రెస్ ఒక గుడ్సుట్రైన్ ఒకటి కొకటి గుద్దుకొని 12 మందికి గాయాలు తగిలాయి. వారిలో ముగురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఈదున్నవంటకు బుధవారం వాడు సంభవించిందనీ గాయపడిన వారిలో 8 మంది ప్రయాణీకులనే సర్గారు రైల్వే ఉద్యోగులని ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి

తీవ్ర గాయాలు తగిలిన వారిని ఢక్కాకు తీసుకువచ్చి ఆసుపత్రిలో చేర్చారు వారు ప్రమాదం కోలుకుంటున్నట్టు తెలుస్తున్నది. గుడ్సు ట్రైన్‌లోని 5 వాగన్లు, రెండు వాన్‌లు పటాలు తప్పాయి

ఆటంకంలో రైళ్ళ రాకపోకలు 5 గంటల పేపు స్థంభించి పోయాయి. (పి. టి. ఐ)

అటవీశాఖామంత్రికి నిజామాబాద్ కమ్యూనిస్టు నాయకుల మెమొరాండం

నిజామాబాద్ నవంబరు 15

పేదలకు జీవనోపాయం లేక, అడవికి వెళ్ళి వంటకాలు పుల్లలను తెచ్చి అమ్ముకుంటున్న పేద వారిని అటవీశాఖాధికారులు అనవసరంగా దాడిచేస్తున్నారని ఇటీవల స్థానిక కమ్యూనిస్టు నాయకులు త్రియుతులు వెళ్ళి చెప్పారు. జిల్లా కలెక్టరు రామయ్య మరియు రోనాలు రాష్ట్ర వ్యవసాయ, అటవీశాఖామంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ని కి తెచ్చారు ఈ విషయంగా ఒక మెమొరాండాన్ని కూడా మంత్రికి సమర్పించారు వారి సమస్యలను సానుభూతితో పరిశీలిస్తానని మంత్రి హామీ విచ్చారు. (స్వ వి.)

కెన్నెడీ దంపతుల సమక్షంలో కూచిపూడి నాట్య ప్రదర్శన

షిగ్గటన్, నవంబరు 16

అమెరికా అధ్యక్షులు శ్రీ కెన్నెడీ గౌరవార్థ ప్రధాని శ్రీ నెహ్రూ దాంత రాయ్ దాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విందు సందర్భంలో కూచిపూడి నాట్య ప్రదర్శన జరిగింది

కూచిపూడి నాట్యకళా నిపుణులు శ్రీ కోలాచలం శ్రీనివాసరావు శ్రీమతి ఇంద్రాణి నాట్య ప్రదర్శన చేశారు. శ్రీమతి కెన్నెడీ నెహ్రూ కళాకారులను పరిచయంచేసి కూచిపూడి నాట్య శిక్షణను విడిచారు.

ప్రదర్శనానంతరం శ్రీమతి కెన్నెడీ కళాకారుల నృత్యనైపుణ్యాన్ని కొనియాడారు.

బొగ్గు ఇనుము నూనె సమస్యలపై పరిశీలనలు

న్యూఢిల్లీ, నవంబరు 16

ప్రణాళిక సంఘం నియమించిన సలహా సంఘం బొగ్గు ఇనుము నూనె సమస్యలపై పరిశీలన జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

జలవిద్యుత్ శాఖ బృందాలు విద్యుత్ సమస్యలను సంబంధించి దీర్ఘ ప్రణాళికలను రాటిలి దాన్.

భోన్గిర్ తాలూకా యాదవ సంఘం

భోన్గిర్, నవంబరు 15

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీ పోలం నీరయ్య అధ్యక్షతన జరిగిన భోన్గిర్ తాలూకా యాదవ సభలో శ్రీ చట్టి బుచ్చయ్య అధ్యక్షులుగా తాలూకా సంఘాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ పెద్దకుల సత్యయ కార్యదర్శిగా ఎన్నికైనారు. మరో 18 మందిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

సికేకేల్ సమితిలో నూతన పాఠశాలలు

నర్సాపూర్, నవంబరు 16

సికేకేల్ పంచాయతీ సమితిలో 3 ఉన్నత పాఠశాలలూ 8 సెకండరీ పాఠశాలలూ జిల్లా పరిషత్ నెలకొల్పింది

పంచాయతీ సమితి అధ్యక్షులతో మరో 47 ప్రాథమిక పాఠశాలలు కూడా నడిపిస్తున్నాయి.

అయితే సామాన్య ఉన్నత పాఠశాలకు గ్రామస్థులు ఒక హాస్టల్ ఏర్పరచారు.

ప్రీమియం కట్టిన వెంటనే పాలసీ జారీచేసే పద్ధతి

(ఆ)

రూపొందించినట్లు జీవితభీమా సంస్థ అధ్యక్షుని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16

ప్రీమియం కట్టినప్పుడే జీవితభీమా పాలసీలను ఇచ్చివేసేందుకు జీవితభీమా సంస్థ ఒక క్రొత్త పథకాన్ని రూపొందించింది

గత సెప్టెంబరు 1 న ఈ క్రొత్త పద్ధతి కాన్ని అమలు చేశారు ఇది రాలా విజయవంతంగా నడిచిందని ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ సి గోపాలకృష్ణన్ అన్నారు

ఈ పథకం ప్రకారం ఇన్సూరెన్సు కార్యాలయాలకు పోయి ఒక మొదట ప్రీమియం చెల్లించి పాలసీ తెచ్చుకోవచ్చు వస్తారాయన

ఇంత వరకు ప్రపంచంలో ఎక్కడా ఈ పద్ధతిని అనుసరించలేదు రాష్ట్రపతి నే ఇదే మొదటగా అమలైంది దానివల్ల గ్రామీణ ప్రజలకు విశేషంగా మేలు జరుగుతుంది

పెట్టెంబరు నుంచి ఇంతవరకు ఢిల్లీ లోనూ 8 వేల పాలసీలు అమ్ముడుపోయాయనీ వీటి మొత్తం సు. 2 కోట్లు ఉన్నదనీ అన్నారు

ఢిల్లీ డివిజనల్ కార్యాలయంవారు ఏర్పాటు చేసిన వలలో ఆయన ప్రసంగించారు

అకాలీదళంలో విభేదాలు

అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని తారాసింగ్‌కు నోటీసు

అమృతసర్, నవంబరు 16

మాస్టర్ తారాసింగు చేసిన తప్పిదాలకు శిక్షగాతికి తమ క్షమాపణలు చెప్పుకొన్నారనీ ఆయన నిర్వహిస్తున్న అకాలీదళం అధ్యక్షపదవికి శిరోమణి గురుద్వారా ప్రబంధక సంఘాధ్యక్ష పదవికి రెంటికి నవంబరు 20 లోగా రాజీనామా చేయాలని ఈ సంఘంలోని ప్రముఖసభ్యుడు శ్రీ జానక సింగ్ ఉప్పూసంగాల్ ఇచ్చిన నోటీసువల్ల అకాలీదళ వర్గాలలో ఏర్పడిన విభేదాలు బయటపడ్డాయి.

ఆలా నవంబరు, 20 లోగా మాస్టర్ తారాసింగ్ రాజీనామా చేయకపోతే నవంబరు 21 నుంచి ఒక వారంలోపులోపాటు తాను నిరశనవ్రతం అవలంబిస్తానని కూడా శ్రీ జానక్ సింగ్ తమ యీ నోటీసులో పేర్కొన్నారు.

అకాలీదళ క్రమశిక్షణను విపరీతంగా నిర్వహించారనే ఆరోపణపై ముగ్గురు కార్యవర్గ సభ్యులను నేడు మాస్టర్ తారాసింగు సభ్యత్వంనుంచి తొలగించారు.

1,470 కోట్ల డాలర్ల అంగారం నిల్వలు

లండన్ నవంబరు 16

ప్రపంచంలో వ్యక్తులు ప్రైవేటుగా నిలవ చేసుకున్న బంగారం ఇప్పుడు దాదాపు 13 000 టన్నుల మేరకున్నదని దీని విలువ దాదాపు 1,470 కోట్ల డాలర్లు అనిన్క్యూవరల్డ్ కరెన్సీ రిపోర్టులో అంచనా వేశారు యీ ఎలవ ఇంతవరకెన్నడూ ఇంతగా ఉండలేదు ఒక సంవత్సరం క్రితం అన్న దీని వ్రత్తత ఎలువ 8 1 శాతం జాస్తా ఉంది (సమాచార్)

కొత్తలలంబో పథకానికి రాజకీయప్రసక్తి తగదు

సభ్యదేశాలకు బ్రిటన్ విజ్ఞప్తి

కౌలాలంపూర్, నవంబరు 16

ప్రధాన లక్ష్యమైన దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాల సత్వర ఆర్థికాభివృద్ధికి రాజకీయ విభేదాలను అవరోధం కానీయరాదని కొలంబో ప్రణాళిక సభ్య దేశాలకు బ్రిటన్ విజ్ఞప్తి చేసినది

కొలంబో ప్రణాళిక దేశాల మంత్రుల సమావేశంలో బ్రిటన్ ప్రతినిధి వర్గ నాయకుడు పై విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో రాజకీయాల ప్రస్తావన కొని వచ్చిన దక్షిణ తీయత్నాం ఇండోనీషియా పతిదులను ఉద్దేశించి విజ్ఞప్తి జరిగినట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

నల్గొండ జిల్లాలో బంజరుభూమి పంపిణీ

ఈ నెలాఖరుకు పూర్తవుతుందని కలెక్టర్ ప్రకటన

నల్గొండ, నవంబరు 16

నల్గొండ జిల్లాలో పేదలకు పంపిణీ కావలసిన ఉన్న 40768 ఎకరాల బంజరు భూమిలోనూ 19 వేల ఎకరాల పంపిణీ అయిపోయిందనీ, మిగతాభూమి పంపిణీ గూడా ఈ నెలాఖరులోగా పూర్తి అవుతుందనీ. జిల్లాకలెక్టర్ శ్రీ అల్లాయాడుఖాన్ తెలిపారు.

ఒక్క మునుగోడు తాలూకాలోనే 15 వేల ఎకరాలు పంపిణీ కావలసిఉన్నదనీ ఈ కార్యక్రమానికి అధనంగా 6 గురు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను నియమించామన్నారు.

రాజధాని వార్తలు

హైదరాబాద్ ఇబ్రహీంపట్నంల మధ్య షటిల్ సర్వీసు

ఈ నెల 21 నుంచి ప్రారంభం

హైదరాబాద్ నవంబరు 16

హైదరాబాద్ ఇబ్రహీంపట్నం దేవరకొండ బస్సు రూటులో ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా, ఈ నెల 21 (మంగళవారం) నుంచి హైదరాబాద్ ఇబ్రహీంపట్నంల మధ్య రెండు షటిల్ బస్సు సర్వీసులను నడపడానికి ఆంధ్రప్రదేశ్ రోడు రవాణా సంస్థవారు నిర్ణయించారు.

ఈ బస్సులు హైదరాబాద్ సిటీబస్ స్టేషను నుంచి ఉదయం గం 10-30 లకూ సాయంత్రం గం 6-30 లకూ ఇబ్రహీంపట్నానికి బయలుదేరుతాయి.

ఇబ్రహీంపట్నం నుంచి ఉదయం గం 8-30 లకూ, గం. 12 లకూ బయలుదేరుతాయి.

బీహార్ వరద బాధితులకు విరాళాలు

రాష్ట్రప్రజలకు శ్రీమతి లలితాచార్ విజ్ఞప్తి

హైదరాబాదు నవంబరు 16

బీహార్ వరద బాధితుల సహాయనిధికి రాష్ట్రప్రజలందరూ తమ విరాళాలు అందజేయవలసినదిగా కోరుతూ సినిమా హాళ్ల వారూ, ఒక యజమానులూ, వారికి వ్యాపారాలపై ఒక రోజు ఆదాయాన్ని ఈ నిధికి ఇవ్వమని రెడ్ క్రాస్ సంస్థ ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షురాలు శ్రీమతి లలితాచార్ కోరారు.

ఈ నిధికి విరాళాలు పంపగోరే వారు "భారత రెడ్ క్రాస్ సంస్థ ఆంధ్రప్రదేశ్ విభాగ కార్యదర్శి పికింద్రాబాద్ చిరు నామాకు పంపించు లేదా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈశాఖ పేరున డిపాజిట్ చేస్తూ కార్యదర్శికి తెలపాలి

క్రింది కోరు విధించిన మరణశిక్ష హైకోర్టులో రద్దు

హైదరాబాదు నవంబరు 16

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం వాస వ్యుడైన ఉడుతూరు వెంకన్నపై వచ్చిన హత్యాకాండలో [illegible] పరి జిల్లా సెషన్సు జడ్జి విధించిన మరణశిక్షను రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

రాగా రామస్వామి అనే ఆయన భార్యతో ఆక్రమ సంబంధం ఏర్పడుతుందని ప్రోత్సహించి ముద్దాయి యత్నించి విఫలమైనందువల్ల రామస్వామిని అతడి ప్రేమికుడు గొర్రెలతో నరికి చంపివేశాడని ప్రాసిక్యూషన్ కథనం

ఈ అభియోగానికి తగిన సాక్ష్యాధారం లేదని హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ వి బాసిరెడ్డి శ్రీ కె వి యల్ నరసింహారావు కొట్టివేసి క్రింది కోర్టు విధించిన మరణశిక్షను రద్దు చేశారు

శ్రీ లోకేందర్ పర్షాద్ సైగల్ ముద్దాయి తరపున హాజరైనారు.

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయానికి రు. 5 వేలు మంజూరు

నగర పురపాలక స్థాయీ సంఘ సిఫార్సు

హైదరాబాదు నవంబరు 16

కర్నూలు జిల్లాలోని శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయ భవనాన్ని విస్తృత పరచడానికి, గ్రంథాలయ పనులు తలపెట్టడానికి రు 5 వేలు మంజూరు చేయవలసి సర్వసత్య సమావేశానికి సిఫార్సు చేయడానికి నగర పురపాలక స్థాయీ సంఘం నిర్ణయించింది.

పురపాలక సంఘ కార్యాలయపు పర్యవేక్షణ శాఖ సిబ్బందికి మరుక్షణ పనిని క్వార్టర్సును వాయిదా వేయకుండా చేయడానికి సంఘం మంజూరు చేసింది మొదటి వాయిదా చెల్లింపు 189రు కేటాయించబడింది.

కార్పొరేషన్ పారిశ్రామిక సహకార సంఘం

రు. 10 వేలు మంజూరుచేస్తే

నగరపురపాలక సంస్థ స్థాయీ సంఘం సిఫార్సు

హైదరాబాదు నవంబరు 16

స్థానిక పురపాలక పారిశ్రామిక సహకార పరపతి సంఘానికి రు. 10 వేల ఋణం మంజూరు చేయవలసిందిగా స్థాయీ సంఘం పురపాలక సర్వసత్య సంఘానికి సిఫారసు చేసింది ఈ ఎకరతి సంఘానికి మంజూరు చేయడం ప్రయత్నం మంజూరు చేసే దానిలో ఇది ఒకటి ది

ఆంధ్రప్రదేశ్ గీతపారిశ్రామిక సంఘ సమావేశం వాయిదా

హైదరాబాదు నవంబరు 16

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సంఘ సమావేశం కొన్ని అనివార్య కారణాలవల్ల ఈరోజు జరగలేదు 19 వ తేదీ మధ్యాహ్నం మూడుగంటలకు సంఘ కార్యాలయములో సమావేశ మౌతుందని కార్యదర్శి ప్రకటిస్తున్నారు

ఆడిట్ రిపోర్టులో మరో ప్రత్యేక అంశం

వచ్చేఏటినుంచీ అమలుచేయ మన్నట్లు ఆడిటర్ జనరల్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16

ఎగుమతులకు సంబంధించిన వివిధ వాణిజ్యసంస్థలు వనిచేస్తున్నతీరు వాటి ఆర్థికపరిస్థితి సాధించిన లక్ష్యాలు మొదలైనవాటిని సమీక్షించేందుకు ఆడిట్ రిపోర్టులో ఒక ప్రత్యేక అంశాన్ని వచ్చే ఆర్థికసంవత్సరం నుంచీ ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు ఆడిట్ జనరల్ శ్రీ ఎ కె రాయ్ నిన్న ఇక్కడ అన్నారు

రాజస్థాన్ శాసనసభ వల్లికి ఆకాట్టు కమిటి అంచనాల సంఘపుతీర్మాన సుద్దేశించి ప్రసంగిస్తూ పైవిధంగా ఆయన అన్నారు

క్రీడాభూమి

బొంబాయిలో క్రికెట్ వెస్ట్‌మాచ్ డ్రా

బొంబాయి నవంబరు 16

భారత ఇంగ్లాండు జట్టులమధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టుపోటీ ఆదివారోజున నేటి సాయంత్రం ఆటముగిసిన వేళకు రెండవ ఇన్నింగ్సులో భారతజట్టు 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు సాధించి పోటీ డ్రా చేసింది

ఇంగ్లాండుజట్టు రెండవఇన్నింగ్సులో 9 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసి ఆట డిక్లేర్ చేసింది.

క్రికెట్ మాచ్ ప్రేక్షకులకై అదనపు బస్ సౌకర్యాలు

హైదరాబాదు, నవంబరు 16

క్రికెట్ కంట్రోల్ అధ్యక్షుడు 11 వ జట్టుకూ, ఇంగ్లండు జట్టుకూ మధ్య ఇవే మైదానంలో ఈ నెల 18 నుంచీ 20 వరకూ జరిగే పోటీలను చూడ ప్రేక్షకుల సౌకర్యార్థం కొన్ని రవాణా సంస్థవారు అదనపు బస్సులను నడుపుతున్నారు. ఈ రోజులో సికింద్రాబాదు స్టేషన్ రాజీవ్‌గాంధీ మార్కెటుపల్లి, చార్మినార్, రేసిడెన్సీ క్లబ్ పల్లి, సులక్ పేట దిల్‌షుక్‌నగర్, బహిష్కాస్థానంవద్ద అదనపు బస్సులు ఉదయం గం. 9 లనుంచి నడుస్తాయి.

పోటీల ఆనంతరం సాయంత్రం గం. 5-15 నిలనుంచీ అదనపు బస్సులు ప్రయాణీకులను క్షేమకర ప్రదేశాలకు చేరవేస్తాయి

కలకత్తా రైల్వే జట్టుపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టు విజయం

డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

న్యూఢిల్లీ, నవంబరు 16

ఇక్కడ జరుగుతున్న డ్యూరాండ్ ఫుట్‌బాల్ పోటీలలో 6-1 గోలుల తేడాతో కలకత్తా బి ఎన్. రైల్వే జట్టును ఓడించి హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టు సెమీఫైనల్లో ప్రవేశించింది.

కొలంబోలో ప్రమాదం

కొలంబో, నవంబరు 15

ఇండియన్ ఎయిర్ లైను సంస్థకు చెందిన కాట్కాంట్ విమానం మద్రాస్‌నుంచి ఇక్కడి విమానాశ్రయంలో ఆగే సమయంలో స్వల్పప్రమాదం సంభవించినది.

విమానం ఆగే స్థలం పరిమితిదాటి దూసుకొని ముందుకు పోయినది

ఈ సంఘటనలో ఎవరూగాయపడలేదు విమానం ఆడుగుభాగం మాత్రం చెడిపోయినది.

నరేపేట కత్తి ఎరువులు

పోలీసు దర్యాప్తు జరుగుతున్నదని మంత్రివెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు నవంబరు 16

నిజామాబాద్ జిల్లాలోని నరేపేటలో 800 టన్నుల కత్తి ఎరువుల విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు విలేకరులతో అన్నారు.

ఎరువులలో కత్తి ఎరువులు చేరాయని అధికారులదృష్టికి రాగానే చాలా పరిశీలిస్తే యీ ఎరువుల నమూనాలను రసాయనిక పరీక్షలకు పంపారు వారికి పరీక్ష నివేదిక అందినదనీ, అందులో ఎరువులలో కత్తి ఎరువులు కలిపారని ఇవి కత్తి ఎరువులు తేల్చారు దీనిపై గోదాములనుంచి సరఫరాలు నిలిపివేశామని మంత్రి అన్నారు.

పోలీసులు యీ విషయాన్ని దర్యాప్తు చేస్తున్నారని కూడా అయన అన్నారు

రైతులకు మేలుకలిగే ఎరువులను సప్లయి చేసే దుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.

ప్రాజెక్టుల ప్రారంభోత్సవం

హైదరాబాదు నవంబరు 16

నెల్లూరు జిల్లాలోని కావలి కాల్వకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నవంబరు 19 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు కర్నూలు జిలాలోని పంచరాజస్వామిగుడి ప్రాజెక్టుకు నవంబరు 22 వ తేదీన ఆయన ప్రారంభోత్సవంచేస్తారు.

కడప జిల్లాలోని పులివెందుల ప్రాజెక్టుకు నవంబరు 23 వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

నిరాయుధీకరణ సంప్రదింపులకై 20 దేశాల సంఘం

(ఆ)

సమితిరాజకీయ సంఘంలో అమెరికా తీర్మానం

ఐక్యరాజ్య సమితి, నవంబరు 16

నిరాయుధీకరణ సంప్రదింపులకై 20 దేశాలతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సిఫార్సు చేయమని సమితి జనరల్ అసెంబ్లీని కోరనున్నట్టుగా అమెరికా నిన్నరాత్రి రష్యాకు తెలియజేసినది

ఈ సంఘంలో ఐదు పశ్చిమ దేశాలు ఐదు కమ్యూనిస్టు దేశాలు వ్యత్యాసం ఉంటుంది, మిగిలిన 10 స్థానాలకు భౌగోళిక ప్రాతిపదికపై సంపిణీ చేయటం జరుగుతుందని అమెరికా వివరించినది

నిరాయుధీకరణపై చర్చను ప్రారంభించిన సమితి రాజకీయ సంఘంలో అమెరికా పథకం పేరు పెట్టనున్న ముసాయిదాలో ఈ వివరాలు ఉన్నవి

అమెరికా తీర్మానం ముసాయిదాను సోవియట్ రష్యా ప్రతినిధి జోరిన్‌కు అందజేసాం.

రష్యా ప్రవేశపెట్టనున్న తీర్మానం ముసాయిదాను ఆలస్యకుండనే జోరిన్ సెక్రటరీ జనరల్ అందజేశారు సమావేశం సంఘంలో 15 మంది సభ్యులుండాలన్నీ కమ్యూనిస్టు పశ్చిమ తటస్థ వర్గాలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలనీ రష్యా సూచించినట్లు తెలుస్తున్నది

సంజీవరెడ్డి ఆశాభావం

(1 వ పేజీ తరువాయి)

రుల నిర్ణయం పూర్తిఅయిపోయి ఎన్నికల ప్రచారం దేశమంతటా ప్రారంభం కాగలదన్నారు.

గోవా సమస్య

గోవాసమస్యను ప్రస్తావించి ఎన్నికల వేదికలో యీ సమస్యపై ఏంచేయడానికైనా అవకాశమున్నదనీ, అందువల్ల ఎన్నికల వేదికను మార్చవలసిన అవసరం లేదనీ అన్నారు.

బొంబాయి ఉత్తర నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మీనన్ విజయం సాధించి తీరగలదన్నారు.

శ్రీ కె మీనన్ కమ్యూనిస్టు దృక్పథం గలవాడనీ, తమ గాంధేయుడనీ కృష్ణమేనన్ చేస్తున్న ప్రచారంపై స్పందిస్తూ గాంధీజీయే నేడు జీవించి ఉన్నట్లయితే కాంగ్రెస్ విధానాలను సమర్థించి ఉండేవాడని అన్నారు

కాంగ్రెస్ పరిస్థితులను బట్టి మారుతున్నదన్నారు. ఒకప్పుడు కోఆపరేటివ్ కామన్వెల్తు అనేది కాంగ్రెస్ లక్ష్యమైతే, నేడు సోషలిజం లక్ష్యమైందనీ, ఎన్నికలలో సంపద లో వ్యత్యాసాలను తొలగించడానికి కాంగ్రెస్ కృషిచేస్తున్నదనీ అన్నారు

కాంగ్రెస్ అభ్యర్థులు పోటీచేసే అసెంబ్లీ కాంగ్రెస్ సభ్యులపై రివర్జిర్యాలు తీసుకోవడమున్నారు

ఇటీవలే బెంగాలు కాంగ్రెస్ నుంచి ఒక ఎం.ఎల్.సి సభ్యుడు రాజీనామా ఇవ్వగా ఆ రాజీనామాను అంగీకరించకుండా అతనిని కాంగ్రెస్‌నుంచి తొలగించవలసిందిగా వర్కింగ్ కాంగ్రెస్‌ను ఆదేశించామన్నారు

అలాంటి వారు గెలిచినా తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోవటం జరగదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జనవరిలో తిరిగి పర్యటిస్తామన్నారు.

ఎరువుల పరిస్థితి నిరుత్సాహకరమైనా మెరుగు

(ఆ)

రాష్ట్రమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

భూసార రక్షణకు, కేంద్ర సహాయం ఇతోధికంగా లభించగలదని వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 16

గత సంవత్సరంకన్నా, యీ ఏడాది ఎరువుల పరిస్థితి మేలుగా ఉన్నా, మొత్తం మీద బాగాలేదనే చెప్పవలసి ఉంటుందని వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు విలేకరులతో అన్నారు.

1961-62 కు 3 23,500 టన్నుల ఎరువులు ఎకరానికి 32,500 ఎకరాలకు లక్ష్యంగా పెట్టుకొన్నామన్నారు.

ఎంపిక చేసిన భూములలోని రైతులు యీ విషయంలో ముందుకువస్తున్నారన్నారు. భూసార రక్షణ దాలా పెద్ద సమస్య అనీ, పెద్ద జిల్లాలన్నింటిలోను దానిని కొనసాగించాలనీ అన్నారు

తృతీయ పంచవర్షప్రణాళికలో ఆహార పదార్థాలు

తృతీయ పంచవర్షప్రణాళిక ఆహారోత్పత్తి ఆంధ్రప్రదేశ్ 85-88 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సంపాదించగలదన్నారు.

రెండవ ప్రణాళికలో 16-43 లక్షల టన్నుల ఉత్పత్తి చేయాలనేది లక్ష్యమైతే, తృతీయ ప్రణాళికలో 26-77 లక్షల టన్నుల ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెటుకొన్నామన్నారు

రెండవ ప్రణాళికలో 1.53 లక్షల టన్నుల ఆహార పదార్థాలు అంటున్నా కన్నా తక్కువ ఉత్పత్తి అయిందన్నారు. సకాలంలో వర్షాలు లేక ఇలా జరిగిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లాలోతప్ప మిగిలిన జిల్లాలలో పరిస్థితిగానే ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ జిల్లాలను, బందరుగోదావరి జిల్లాలను ఈజిపు మధ్యప్రదేశ్ ప్రాంతాలనియ్యాన్ని చనకరుల డిపోలద్వారా సప్లయి చేస్తున్నామన్నారు బందరుగోదావరి జిల్లాలో ప్రస్తుతమున్న 112 చనకరుల డిపోలకుకాక క్రొత్త వాటికిలైసెన్సులు ఇవ్వడంచేసుకోలేదన్నారు.

విమానాలద్వారా మిడతల వేట

విమానాల ద్వారా మిడతలను తరిమివేయడానికి రాష్ట్ర ప్రభుత్వంచేసిన సూచనను కేంద్రం పరిశీలిస్తున్నదన్నారు. ఇందుకోసం రెండు విమానాలు కొనేందుకు కేంద్రాన్ని ఋణమడిగామన్నారు

చెఱకు ఉత్పత్తిదార్లు

ఇటీవల ప్రభుత్వం చేసిన చెఱకు బిల్లు అమలయితే చెఱకు ఉత్పత్తిదార్ల సమస్యలు చాలా వరకు పరిష్కారంకాగలవన్నారు

ఉత్తర భారతదేశంలోని చక్కెర పరిశ్రమపై దక్షిణాదిలోని చెఱకు ఉత్పత్తిదార్లు ఇబ్బంది పడవలసి వచ్చిందన్నారు

ఉత్తరాది మిల్లులన్నీ చాలా పురాతనమైనవనీ వాటిని ఆధునికపద్ధతులలోకి మార్చేందుకు వాటి ఇష్టపడం లేదని అన్నారు. పైగా ఉత్తరాది భూసారం కూడా చెఱకు ఉత్పత్తికి అనుకూలంగా లేదన్నారు

ఈ నెల 18వ తేదీన జవహర్ రామభగవాన్‌దాస్ కళాశాల హిందీ సంఘానికి ప్రఖ్యాతి ఉర్దూ కవి శ్రీ కమల్ ప్రసాద్ కమల్ ప్రారంభోత్సవం జరిపారు

నటీనటులు : సౌజన్య, శివాజీ గణేశన్, ఎమ్. ఎన్. రాజమ్ మొ॥

చిత్ర సీమ్రాబాద్

ఆటలు మరుయాలు : 2-45 6

అపూర్వ అవకాశం : అమ్మకానికి స్థలాలు

లింగంపల్లి వి జనరల్ టాకీసు ప్రక్కనే ఉన్న గార్డెన్ లేఔట్ అని పిలవబడే పాతతరంవి 60 ప్లాట్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి హైదరాబాదు నగరంలో కేంద్ర ప్రాంతంలో యీ స్థలాలు ఉన్నాయి రోడ్ ప్లానరచే మంజూరు చేయబడి గృహ నిర్మాణాలకు అనుకూలంగా ఉన్నాయి

అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి అందరికీ వీలుగా అందుబాటులో ఉన్నాయి. కొనవలసినవారు యీ కింది వారిని కలుసుకోగలరు.

రెండుచోట్లకూడా ప్లానును చూసుకోవచ్చు

కె బాబయ్య గార్డెన్ లేఔట్ లేక ఫోన్ నె : 34872 ఉ 7-10, సా 4-9

అతిత్వరలో !

సంగీతం, వినోదం ప్రేమ కలాపాలుకలిగి మీకు హాయిగొల్పు

మహా తరంగ చిత్రరాజం !

హైదరాబాదు మూవీస్ వారి

పెళ్లికాని పిల్లలు

తెలుగు

నటీనటులు : అగయ్య గుమ్మడి కాంతారావు రమణారెడ్డి, రంగం మ్మనాథం, హరనాథ్ రామకృష్ణ జమున మ్యూజికాంగం మ్యూజిక్ రాజశ్రీ

పిల్లలపై పిలుదర్శని పాత్రి కృష్ణలీల

నిర్మాత శ్రీ గంగాధరరావు | దర్శకుడు సి యస్ రావు | సంగీతం వేణు

ఒకేసారి విడుదల

సాగర్ హైదరాబాద్ | చిత్రా సికింద్రాబాద్

శ్రీనివాస్ వరంగల్ | ప్రభాత్ విజయవాడ

రామకృష్ణ పిక్చర్సు రిలీజ్

నేడే బ్రహ్మాండమైన విడుదల !

మరిదిని మాతృమూర్తిగా ప్రేమించిన ఒక అపూర్వ స్త్రీ గాథ;

ఆత్మత్యాగం స్త్రీమూర్తులకు ఆదర్శప్రాయమై నది.

మీనా కుమారి అపూర్వ నటన

ఈ చిత్రానికి మాటలు పాటలు రాసిన

మీనా కుమారి

బలరాజ్ సాహని

భాభి కి చూడియా

అజీజ్,

సీమా,

సైలేష్,

దుర్గాఖోటె

మరియు

ఓంప్రకాశ్



నిర్మాత —దర్శకత్వం: — సదాశివ జె. రావ్ కవి

సంగీతం: సుధీర్

— * ఒకే సారి * —

దిల్‌షాద్ హైదరాబాద్ | ప్రకాశ్ మంగళ్‌హాట్ | అజంతా సికింద్రాబాద్

శుక్ర శని ఆదివారాలలో 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30

శుక్ర, శని, ఆదివారాలలో 3 ఆటలు; 3-15, 6-15, 9-30

— శ్రీ బాలాజీ పిక్చర్సురిలీజ్ —



కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి హైదరాబాదులోని రాధాకృష్ణ బాల గృహాన్ని సందర్శించినప్పటి చిత్రం

కాంగో పరిస్థితిపై భద్రతామండలి చర్చ

—:(o):—

కటాంగా అక్రమాలను తక్షణమే అంతమొందించాలని కోరుతూ తీర్మాన ప్రతిపాదన

ఐక్యరాజ్య సమితి, నవంబరు 16

కాంగో ప్రధాన ప్రధాని పాట్రిస్ లుముంబా హత్యను గురించిన అధికార నివేదికను కటాంగా, కివూ రాష్ట్రాలలో చెలరేగిన హింసాకాండను దృష్టిలో ఉంచుకొని కాంగో పరిస్థితిపై తిరిగి చర్చ జరపటానికి గాను భద్రతా మండలి గురువారం ఉదయం 11-56 (భారత కాలమానం) గంటలకు సమావేశమైనది.

లైబీరియా సోవియట్ యూనియన్ రిపబ్లిక్ సంయుక్తంగా ప్రవేశపెట్టబడిన తీర్మానం మరుసటిరోజు లైబీరియా ప్రతినిధి డాక్టర్ నాథన్ బార్న్సు భద్రతా మండలిలో ప్రతిపాదించారు.

పదేళ్ల పరిపాలనలో కటాంగా ప్రభుత్వం పాటించిన, అక్రమ చర్యలను ఖండించాలని యీ తీర్మానంలో కోరారు.

సమితి దళాలపై కటాంగా కొనసాగిస్తున్న సాయుధచర్యలను ఖండిస్తూ, అ చర్యలను వెంటనే నిలిపివేయాలన్నారు.

సమితి సేనలకు విశేషాధికారాలు

ఉథాంట్ ఉత్తర్వు

అల్బర్ట్‌విల్ కిందూలో కాంతి, విద్రతల నిరోధకు అవసరమైన చర్యలన్నీ గైకొనాలని సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కాంగోలోని అన్యరాజ్య సమితి అధికారులకు గట్టిగా ఆదేశించారు.

అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లయితే కటాంగాలోని సమితి సిలియన్ అధికారి ఒబెయిన్‌కు సమితిదళాల అధిపతి జనరల్ సీన్ మెకోన్‌కు న్యూయార్క్ రాజధానిగానూ ఉంటే అదేశాలు.

హఠాత్తుగా విరిపించిన ఒక విలేకరుల గోష్ఠిలో సమితి సమాచారశాఖ తాత్కాలిక డైరెక్టర్ అన్గుర్ కారమర్సు ఈ విషయాలను వెల్లడించారు.

ఓబెయిన్, మెకోన్ శుక్రవారం నాటికల్లా ఇక్కడికి రాగలరని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఉత్తర కటాంగాలో ఏర్పడిన తాజా పరిస్థితి గురించి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి లియోనార్డ్ విలోని సమితి అధికారులతో మెకోన్‌పై ఈరోజు ఉదయం గంటకు పైగా చర్చ జరిపారు.

అల్బర్ట్ విల్, కిందూలలో కాంగో సేనల పి యూ రీ వి ("మీ కిష్టమైతే అలాగే అనండి) గురించి వారు చర్చించారు.

కిందూలో తిరుగుబాటు కాంగో సైనికుల నిర్బంధంలో ఉన్న 13 మంది ఇటాలియన్ పౌరులకు విడిపించటానికి సమితి అధికారులు జరిపిన కృషి ఫలించలేదని కారమర్సు చెప్పారు.

"వారి గతేమైందో అనే విషయం అత్యంత ఆందోళనకరంగా ఉన్నదని" ఆయన అన్నారు.

అల్బర్ట్‌విల్‌లోని కాంగో సైనికులు తమ అధికారుల కంట్రోలునుంచి వైదొలగినారని స్పష్టమవుతూనే ఉన్నదని ఆయన అన్నారు (రాయిటర్)

విజయవాడ, నవంబరు 16

కృష్ణాజిల్లా స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం డిసెంబరు 10వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడ పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

పంటల భీమా అమలుకు చట్టం

—:(o):—

ప్రభుత్వం యోచనలో ఉన్నట్లు శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 16

పంటల భీమా పథకాన్ని అమలు పరచటానికి శాసనం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నదని వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడుఇక్కడ వెల్లడించారు.

సాధారణంగా అనావృష్టి, అతి వృష్టికి గురిఅయ్యే ప్రాంతాలలో రైతులంతా భీమా చేయించుకోవాలని శాసన రీత్యా నిర్బంధం పెడితే తప్ప ఈ పథకం విజయవంతం కాదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు అందుకే శాసనం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న శ్రీరెడ్డి పంటల భీమా పథకాన్ని ఎలా అమలు చేస్తున్నదీ పరిశీలించటానికి రాష్ట్రం పంజాబ్‌కు పంపనలచిన ఇద్దరు అధికారులను అక్కడికి పంపవద్దని పంజాబ్ ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చినదని ఈ పథకం అమలు విషయంలో చూపించదగ్గ అభివృద్ధి ఏమీ సాధించలేదని అందువల అధికారులను పంపటం వృథాకాగలదని పంజాబ్ ప్రభుత్వ తెలిపినదని వెల్లడించారు

పారం కీకం అందిన పంజాబ్ ప్రభుత్వ లేఖ దృష్ట్యా అధికారులను పంపాలన్న ఆలోచన విరమించి, శ్రీ నటరాజన్ రూపొందించిన పథకాన్ని అమలు పరచటానికి చర్యలు గైకొంటున్నామని, ఈ పథకం వివరాలు రూపొందించి పంపుతున్నారని ఆయన అన్నారు. ముందు ఒక సమూల పథకాన్ని అమలు పరచాలనే ఆలోచన కూడా ఉన్నదని ఆయన అన్నారు

వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎదేవదే పంటలు దెబ్బతిని రైతులు నష్టానికి గురి కాకుండా రక్షణ కల్పించడానికి పంటల భీమా పథకాన్ని అమలుపరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏనాడో నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ దామోదర సంజీవయ్య అసెంబ్లీలో గోష్ఠిలో అన్నారు.

ఈ పథకాన్ని రూపొందించి అమలు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్వం భారత ప్రభుత్వ గణాంక శాఖ సలహా దారులు పనిచేసిన డాక్టర్ వి. నటరాజన్‌ను ఆహ్వానించినట్లు వెల్లడించారు శ్రీ నటరాజన్ తమ ప్రతిపాదనలను సమర్పించాలని, ఇప్పుడు వాటిని ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని ఆయన అన్నారు.

గృహ నిర్మాణ రంగంలో సాధించిన అభివృద్ధి

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వివరణ

తిరువేళ్వర్, నవంబరు 16

గృహనిర్మాణ సమూహాలు ఒక దేశం పాంమికంగా పాటించిన అభివృద్ధికి మారుపేరు అని కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి డాక్టర్ గోపాలరెడ్డి అన్నారు

రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ గోపాలరెడ్డి ఇంకా ఇలా అన్నారు.

"ఆహార సమస్య కొంత అదుపులోకి వచ్చి గిడసాలు కావలసినంత వరకూ అవుతున్నాయి. ఇక మూడవ పాంచవర్ష ప్రణాళిక గృహాలు ఈ అవసరాన్ని కూడా తీర్చడానికి మనం తీవ్రమైన చేయాలి

"గృహ నిర్మాణ రంగం గతంలో సాధించిన అభివృద్ధి గణనీయంగానే వుందన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను దాటి వరకూ పాటించాము

ప్రభుత్వ, పర్యవేక్షణ రంగాలలో గృహాలు పెట్టుబడి వ్యయం ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో కంటె తృతీయ ప్రణాళికలో ఎక్కువ అల్పాదాయ వర్గాల కుదేశించిన గృహ నిర్మాణ పథకాలకు తృతీయ ప్రణాళికలో రు. 142 కోట్లు కేటాయించారు.

ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తం రు. 84 కోట్లు మాత్రమే. పేద గృహ నిర్మాణ పథకాలకు సహాయం చేసే నిమిత్తం రు 60 కోట్లను జీవిత భీమా సంస్థ కేటాయించింది తృతీయ ప్రణాళికా దేశానుసారం కేంద్ర గృహ నిర్మాణ మండలిని ఏర్పాటు చేయడంతో విధులు సమీకరణ గణనీయంగా జరుగుతుంది అని ఆశిస్తున్నాను.

ఈ మండలి, రాష్ట్రాలలోవున్న గృహ నిర్మాణ మండలులూ కలసి గృహాల నిర్మాణానికి అవసరమైన వనరులను సమీకరించ గలుగుతాయి

గృహనిర్మాణంపద్దు క్రింద తృతీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తం సద్వినియోగం అయేలా చూడాలి.

మురికివాడల నిర్మూలన

"అమలు చేయటం కష్ట సాధ్యం అయిన పథకంఏదేనా వుంటే అది మురికివాడల నిర్మూలన పథకం.

"మురికి వాడల నిర్మూలన ప్రాజెక్టు పని ప్రారంభించాలంటే ముందరకదలవలసిన ప్రాథమిక పని నెన్నో వున్నాయి.

"మురికి వాడలో నివసిస్తున్నవారికి ప్రాజెక్టు వివరాలను చెప్పాలి. వారితో కలసి ప్రాజెక్టుపైన చర్చలు జరపాలి ప్రాజెక్టు అమలును గురించి సూచన లివ్వమని దాని అడగాలి ప్రాజెక్టు వారి మంచికేనని భావం వారిలో కలిగేలా చేయాలి ప్రాజెక్టు అమలు చేసేటప్పుడు వారి సహాయ సహకారాలను పొందాలి"

యు. పి. లో సబార్డినేట్ పోలీసు ఉద్యోగులకు హెచ్చు జీతాలు

లక్నో, నవంబరు 16

సబార్డినేట్ పోలీసు ఉద్యోగుల (అంటే సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు) జీతాలు హెచ్చించటానికి ఉత్తర ప్రదేశ్ ఎఫ్ఎం ఏర్పాటు చేయబడినది. రాష్ట్ర పోలీసు కమిషన్ సిఫారసుల ప్రకారం ఈ నిర్ణయం గైకొనబడింది కొత్త స్కేళ్లు ఈ విధంగా ఉన్నాయి. సబ్ ఇన్‌స్పెక్టర్ 150-5 200-10-250 హెడ్ కానిస్టేబుల్ 65-7-85-2-5-90 కానిస్టేబుల్ 40-1,5-60-2-70.

పి. టి. ఐ.

ఉత్తరప్రదేశ్‌లో మూడవతరగతినుంచి ఇంగ్లీషు బోధన

లక్నో, నవంబరు 16

స్కూల్ ఫైనల్, ఇంటర్మీడియట్ పరీక్ష లకు వెళ్ళే అభ్యర్థులకు ఇంగ్లీషులో అవసరమైన ప్రవేశం ఉండేటట్లు చేయటానికి వీలుగా మూడవతరగతి నుంచి ఇంగ్లీషు బోధించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది. (పి.టి.ఐ)

నేడే బ్రహ్మాండమైన విడుదల

మధ్యాహ్నం గం 12-30 లకు

మీకు ఆనందాన్ని కలిగించే చిత్రం;

ఒళ్లు జలదరింపచేసే సంఘటనలు వినోదాన్ని కల్గించే సన్నివేశాలు,

తన్మయత్వమొందించే దృశ్యాలు

ఉద్రేకపూరితమైన కథ, యౌవనం తొణికిసలాడే నటీనటులు

తన్మయత్వమొందించే సంగీతం

కేదార్ శర్మ వారి

హమారి యాద్ ఆయేగి

నటీనటులు తనూజ అశోక్ అనంత్‌కుమార్, మధాన, విద్యాబాయ్

దర్శకుడు కేదార్ శర్మ | సంగీతం స్నేహల్

-: ఒకేసారి విడుదల :-

జమురుద్ - ఎయిర్ కండిషను హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్

శుక్ర శని ఆదివారాలలో 4 ఆటలు: 12-30 3-30 6-30 9-30

శుక్ర శని ఆదివారాలలో 3 ఆటలు: 3-30 6-30 9-30

— మాడర్న్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే గం॥ 3-00 లకు బ్రహ్మాండమైన విడుదల



అశోక్ హైదరాబాద్ ★ అలంకార్ సికిందరాబాద్

ఆటల సమయాలు : 3-00, 6-15, 9-30.

మార్కండేయ వరంగల్ ★ రమేశ్ విజయవాడ ★ కీర్తి మహల్ రాజమండ్రి

సోమవారం నుండి అలంకార్ లో ప్రతి రోజు 3-00 గంటలకు ప్రత్యేక మ్యాట్నీ గలదు.

6వ సంయుక్త వారం !

ఇంత వరకు ప్రజల మనస్సులను హృదయాలను, ఏ చిత్రమూ ఇంతగా ఆకర్షించ లేదు.

సిటిజన్స్ పిక్చర్స్ వారి

* గంగా జమున *

సంగీతం : నౌషాద్ దర్శకత్వం : నితిన్ బోస్

నటీనటులు : దిలీప్‌కుమార్, వైజయంతీమాల, నాసిర్ ఖాన్, కన్హైయాలాల్, అన్వారీ హుస్సేన్, లీలాచిట్నీస్, బేబీనాజ్, అజీరా రామ్‌కుమార్, ఆకాశ్‌దీప్, బేబీఅరుణ, ప్రవీన్ పంజ్, హెలెన్ తదితరులు

ప్యాలెస్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్ | కమల్ హైదరాబాద్

రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

టిక్కెట్లు బుకింగు సమయం 10-00నుం 1-00 వరకు తిరిగి మామూలు ఆటలసమయాలలోను ఉన్నత తరగతులకు గలదు.

పేటలను బట్టి గమనిక : హైదరాబాద్‌లోని కమర్షియల్‌లో నవంబరు 23 వరకు మాత్రమే యీ చిత్రం ప్రదర్శించ బడుతుంది. — సంగీత్ ఫిల్మ్ వారి విడుదల —

Printed by K. R. Pattabiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36 Saro Jini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.F., Editor: Gora Sastri.